జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జన శ్రేయస్సే మా ధ్యేయం

విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న
జనం రిపోర్టర్
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948

సంపుటి : 01 సంచిక : 126 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజీలు : 8, వెల రూ. 5, ఆదివారం - 18 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad

## ఏపీలో యథావిధిగా ఆరోగ్యశ్రీ సేవలు




ఆసుపత్రుల పెండింగ్ బకాయిల చెల్లింపునకు ఏపీ ప్రభుత్వం అంగీకరించింది.

గత రెండేళ్లుగా నెట్‌వర్క్ ఆసుపత్రులకు ప్రభుత్వం రూ. 2,500 లు బకాయిలు పడ్డాయి.

500 కోట్లు విడుదలకు మంత్రి అంగీకరించారని సంఘం నాయకులు విజయ్‌కుమార్ తెలిపారు. మిగతా..2లో

## తిరుమల శ్రీవారి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాము, ఈవో తనిఖీలు




తిరుమలలోని సప్తగిరి సత్రాలు, సీఆర్ఓ కార్యాలయాన్ని టీటీడీ ఈవో జే. శ్యామలరావు, అడిషనల్ ఈవో సీ హెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీధర్‌లతో కలిసి శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. మొదట సప్తగిరి సత్రాలు వద్ద మిగతా..2లో

## ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

- రాగల ఐదురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం
- సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని వాతావరణశాఖ పేర్కొంది.




- మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పింది.

# ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలపై మంత్రులతో సీఎం భేటీ..

- సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, అధికారులు హాజరై ఫ్యూచర్ సిటీపై చర్చించారు.
- ఎయిర్ పోర్టు నుంచి నాలుగో నగరానికి రోడ్, మెట్రో కనెక్టివిటీ, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు.
- ఢిల్లీలోని తన అధికార నివాసంలో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియూతో ఆయన భేటీ అయిన విషయం తెలిసిందే.
- తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ త్రినగరానికి అనుబంధంగా నాలుగో నగరం 'ఫ్యూచర్ సిటీ'ని అభివృద్ధి




హైదరాబాద్: 'ఫ్యూచర్ సిటీ' అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి పొంగులేటి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, అధికారులు హాజరై ఫ్యూచర్ సిటీపై చర్చించారు. అలాగే హౌసింగ్ అండ్ అర్బన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ సంజయ్ కులక్షేత్ర, ఇతర ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. ఎయిర్ పోర్టు నుంచి నాలుగో నగరానికి రోడ్, మెట్రో కనెక్టివిటీ, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఫ్యూచర్ సిటీకి తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. అయితే ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ మిగతా..2లో

# ఉద్యోగుల బదిలీల పై దృష్టి



- తాజాగా ఉద్యోగుల బదిలీల పై దృష్టిని సారించింది.
- ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని తాత్కాలికంగా ఎత్తివేసింది.
- ఎక్సైజ్ శాఖలో బదిలీలకు సెప్టెంబర్ 5 నుంచి 15 వరకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ
- మొత్తం 12 శాఖల్లో ఈనెల 19 నుంచి నెలాఖరు వరకు బదిలీలు చేపట్టనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.
- ప్రజా సంబంధిత సేవల్లో ఉండే శాఖల్లో మాత్రమే బదిలీలకు అనుమతించినట్లు ప్రభుత్వం పేర్కొంది.

అమరావతి : ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు బదిలీలు చేపట్టగా , తాజాగా ఉద్యోగుల బదిలీల పై దృష్టిని సారించింది. మొత్తం 12 శాఖల్లో ఈనెల 19 నుంచి నెలాఖరు వరకు బదిలీలు చేపట్టనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు మార్గదర్శకాలను జారీ చేసింది. ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని తాత్కాలికంగా ఎత్తివేసింది. ప్రజా సంబంధిత సేవల్లో ఉండే శాఖల్లో మాత్రమే బదిలీలకు అనుమతించినట్లు ప్రభుత్వం పేర్కొంది. రెవెన్యూ , పంచాయతీరాజ్ , గనులు, పౌర సరఫరాలు, అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఇంజినీరింగ్, దేవాదాయ , స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, అటవీ, రవాణా, పురపాలక, గ్రామ వార్డు సచివాలయాలు, పరిశ్రమలు, విద్యుత్, వాణిజ్య పన్నులు శాఖలోని ఉద్యోగుల బదిలీలకు అనుమతి ఇచ్చింది. ఎక్సైజ్ శాఖలో బదిలీలకు సెప్టెంబర్ 5 నుంచి 15 వరకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## నెల్లూరు చేరుకున్న భారత ఉపరాష్ట్రపతి




భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ శనివారం ఉదయం జిల్లాకు చేరుకున్నారు.

అక్షర విద్యాలయం ఆవరణలో ఉన్న స్వామి వివేకానందుని ప్రతిమకు ఉపరాష్ట్రపతి నివాళులు అర్పించారు.

నెల్లూరు, ఆగస్టు 17: భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ శనివారం ఉదయం జిల్లాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వెంకటాచలంలో ఉన్న అక్షర విద్యాలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతి దంపతులకు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, స్వర్ణభారత్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి దీపా వెంకట్ ఘన స్వాగతం పలికారు. మిగతా..2లోత

# ఏపీలో 14 ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేస్తాం.

- రాష్ట్రానికి మరిన్ని ఎయిర్ పోర్టులు తీసుకొస్తామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్
- కేంద్రమంత్రి పదవి చేపట్టిన తర్వాత తొలిసారి టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యారు.
- ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన రంగానికి సంబంధించి కీలక అంశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించా.
- 'విమానయాన రంగానికి




సంబంధించి మౌలిక వసతుల ప్రాజెక్టులను రెండేళ్లలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా. మిగతా..2లో

## దేశ ఆర్థిక పరిస్థితిని బలహీన పరచొద్దు : ఉప రాష్ట్రపతి ధనఖడ్




భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పిలుపునిచ్చారు.

అమరావతి : దేశంలో అపరమైన సహజ వనరులున్నాయని, వాటిని

23వ వార్షికోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు.

సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం దేశ ఆర్థిక శక్తిని బలహీన పరచడం సరికాదని పేర్కొన్నారు.

## 43 మంది డాక్టర్లను బదిలీ





మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో మహిళా ట్రైనీ డాక్టరుపై అత్యాచారం,

రాష్ట్ర ప్రభుత్వ బదిలీ చేసిందంటూ బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా తప్పుపట్టారు.

కోల్‌కతా: ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో మహిళా ట్రైనీ డాక్టరుపై అత్యాచారం, హత్య ఘటనకు సంబంధించి దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం

## అశోక్ లేలైలాండ్ పున:ప్రారంభం.




- వైసీపీ పాలనలో అనేక కంపెనీలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయిన విషయం తెలిసింది.
- అశోక్ లేలాండ్‌ను మంత్రి నారా లోకేష్ సెప్టెంబర్ 17 వ తేదిన ప్రారంభించనున్నారు.
- 2014 నుంచి 2019 వరకు 75 శాతం పనులను సంస్థ పూర్తి చేసింది. మిగతా..2లో

# సింగరేణి సంస్థ భవిష్యత్ ప్రణాళిలు,

సింగరేణి ఇతర మైనింగ్ రంగాల్లోకి విస్తరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు.

భవిష్యత్ అంతా విద్యుత్ బ్యాటరీలే కేంద్రంగా మారబోతున్నాయి.

సింగరేణి సంస్థ తన మనుగడను కొనసాగిస్తూ ఆస్తులను సంపదను సృష్టించుకోవాలని సూచించారు.

గ్రీన్ ఎనర్జీలో భాగంగా రాష్ట్రంలో ఫ్లోటింగ్ సోలార్,




పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ లను ఏర్పాటు

సింగరేణి సంస్థ దేశ స్వాతంత్ర్యం కంటే ముందు నుంచి ఉన్న సంస్థ.. ఎంతో నిష్ణాతులైన,

# ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

మొదటి పేజి తరువాయి

తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆగ్నేయ అరేబియా సముద్రం, పరిసర ప్రాంతాలను ఆనుకొని దక్షిణ కేరళ తీరం మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రస్తుతం దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక, పరిసరాల్లో ఉందని.. సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని వాతావరణశాఖ పేర్కొంది. కొంకణ్ నుంచి ఆగ్నేయ అరేబియా సముద్రం వరకు ఉన్న ద్రోణి.. ప్రస్తుత ఉత్తర కర్ణాటక, ఇంటీరియర్ కర్ణాకట నుంచి కొమోరియన్ ప్రాంతం వరకు దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక మీదుగా ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. శనివారం నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలుపడే అవకాశం ఉందని చెప్పింది. ఆదివారం నుంచి మంగళవారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రిసిఇల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబగ గద్వాల జిల్లాల్లో వానలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# తిరుమల శ్రీవారి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాము, ఈవో తనిఖీలు

మొదటి పేజి తరువాయి

శ్రీవారి భక్తులు బస చేస్తున్న గదులను పరిశీలించారు. టీటీడీ ఈవో శ్యామలరావు, టీటీడీ అధికారులు ఆకస్మికంగా ఆ ప్రాంతాలకు వెళ్లి అక్కడ బస చేసిన శ్రీవారి భక్తల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సీఎం సొంత జిల్లాలో అన్న క్యాంటీన్లు ఎవరు ప్రారంభించారో తెలుసా, లీడర్ లక్షణాలు

ఆ వసతి నిలయాల్లోని కారిడార్లు, బాత్‌రూమ్‌లలో పరిశుభ్రత, స్విచ్‌బోర్డులు, జలప్రసాదం, పరుపులు, మంచాలు, బెడ్‌షీట్లను ఈవో శ్యామలరావు పరిశీలించారు. గదులను పరిశీలించి ఆధునీకరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు టీటీడీ ఈవో శ్యామలరావు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, డీప్‌క్లీనింగ్ చేపట్టాలని అధికారులను ఈవో శ్యామలరావు ఆదేశించారు. తరువాత తిరుమల యాత్రికులతో ఈవో శ్యామలరావు మాట్లాడి కౌంటర్ల వద్ద గదుల కేటాయింపు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం సెంట్రల్ రిసెప్షన్ కార్యాలయంలో భక్తులకు గదుల కేటాయింపు ప్రక్రియను ఈవో శ్యామలరావు పరిశీలించారు. ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డు, ఇన్ఫర్మేషన్ కియోస్క్‌లను తనిఖీ చేయడంతోపాటు కర్ణాటక, తమిళనాడులోని కళ్లకురిచ్చి నుంచి వచ్చిన భక్తులతో ఈవో శ్యామలరావు మాట్లాడి వారి నుంచి విరాలు సేకరించారు.నేను పెద్దిరెడ్డి మనిషి, వైసీపీ చంద్రబాబును వదలల్లేదు, ఇప్పుడు సీఎం వదిలేస్తారా? భక్తుల సౌకర్యార్థం తిరుమలలో ఎన్నీ గదులు అందుబాటులో ఉన్నాయనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు డిస్‌ప్లేలో, గదుల వివరాలు తెలిపే నోటీసు బోర్డులో ప్రదర్శించాలని సంబంధిత అధికారులను ఈవో శ్యామలరావు ఆదేశించారు. పీఏసీలలో యాత్రికులకి లాకర్లు ఎన్ని అందుబాటులో ఉన్నాయనే విషయం అనౌన్స్‌మెంట్లు చేయాలని, తద్వారా వాటి లభ్యతను బట్టి అవసరమున్న భక్తులకు కేటాయించాలని టీటీడీ ఈవో శ్యామలరావు టీటీడీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో యథావిధిగా ఆరోగ్యశ్రీ సేవలు

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల పెండింగ్ బకాయిల చెల్లింపునకు ఏపీ ప్రభుత్వం అంగీకరించింది. సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో వైద్యసేవలను యథావిధిగా కొనసాగించడానికి ప్రైవేట్ ఆసుపత్రుల సంఘం గ్రీన్ సిగ్నల్ తెలిపింది. శనివారం ఏపీ వైద్యశాఖ మంత్రి సత్యకుమాం ఆసుపత్రుల సంఘం నాయకులతో చర్చలు జరిగాయి. చర్చల్లో వైద్యశాఖ ముఖ్య కార్యదర్శి, ఎన్టీఆర్ వైద్యసేవ సీఈవో పాల్గొన్నారు. సోమవారం రూ. 500 కోట్లు విడుదలకు మంత్రి అంగీకరించారని సంఘం నాయకులు విజయ్‌కుమార్ తెలిపారు. వచ్చే నెలాఖరుకు మరో రూ. 250 కోట్లు విడుదల చేయాలని మంత్రిని కోరామని ఆయన వివరించారు. నెట్‌వర్క్ ఆస్పత్రుల సమస్య శాశ్వత పరిష్కారానికి మంత్రి కృషి చేస్తామన్నారు. గత రెండేళ్లుగా నెట్‌వర్క్ ఆసుపత్రులకు ప్రభుత్వం రూ. 2,500 లు బకాయిలు పడ్డాయి. బకాయిలు చెల్లించకపోతే ఆగస్టు15 నుంచి సమ్మెలోకి వెళతామని హెచ్చరించాయి. ఈ మేరకు రెండు రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను నిలుపుదల చేశారు. దీంతో రోగులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్పందించి శనివారం ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించింది. ఈ చర్చలు సఫలం కావడంతో రోగులు ఊపిరిపీల్చుకుంటున్నారు.

# అశోక్ లేలైలాండ్ పున:ప్రారంభం.

మొదటి పేజి తరువాయి

అమరావతి, ఆగస్టు 17: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రం నుంచి వెనక్కు వెళ్లిన కంపెనీలను తిరిగి రప్పించేందుకు శతవిధాలుగా ప్రయత్నిస్తోంది. వైసీపీ పాలనలో అనేక కంపెనీలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయిన విషయం తెలిసింది. ప్రభుత్వ సహకారం అందకపోవడంతో పలుకంపెనీలు ఏపీకి టాటా చెప్పేసి పక్క రాష్ట్రాలకు తరలివెళ్లిపోయాయి. అంతేకాకుండా సగంపైగా పూర్తిన కంపెనీలు కూడా రాష్ట్ర సహకారం దక్కక మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయాయి. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏపీని వీడిన, మధ్యలోనే పనులు నిలిచిపోయిన కంపెనీలపై ప్రధానంగా దృష్టించింది. అందులో భాగంగా అశోక్ లేలైలాండ్ పున:ప్రారంభం. మల్లవల్లి పారిశ్రామిక పార్కులో అశోక్ లేలాండ్ పునఃప్రారంభం కానుంది. అశోక్ లేలాండ్‌ను మంత్రి నారా లోకేష్ సెప్టెంబర్ 17 వ తేదిన ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అశోక్ లేలాండ్ ప్రతినిధులతో గన్నవరం ఎంఎల్‌ఏ యార్లగడ్డ వెంకట రావు పలుమార్లు చర్చలు జరిపారు. 75 ఎకరాల్లో 130 కోట్లు రూపాయలతో బాడీ బిల్డింగ్ యూనిట్ ఏర్పాటుకానుంది. దేశంలో మొదటి సారిగా మల్లవల్లి పారిశ్రామిక వాడలో బస్ బాడీ బిల్డింగ్ యూనిట్‌ను అశోక్ లేలాండ్ ఏర్పాటు చేసింది. 2014 నుంచి 2019 వరకు 75 శాతం పనులను సంస్థ పూర్తి చేసింది. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ సహకారం కొరవడటంతో అశోక్ లేలాండ్ పనులు నిలిపివేసింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అశోక్ లేలాండ్ బాడీ బిల్డింగ్ యూనిట్ పనులు నిలిపివేసిన విషయాన్ని చంద్రబాబు దృష్టికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట రావు తీసుకువెళ్లారు. ఈ క్రమంలో అశోక్ లేలాండ్ ప్రతినిధులతో నిన్న (శుక్రవారం) ఎమ్మెల్యే చర్చలు నిర్వహించారు. మిగిలిన 25 శాతం పనులను నెలరోజుల్లో పూర్తి చేస్తామని ఈ సంధ్భంగా సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం కావాలన్నా ఇస్తామని ఎమ్మెల్యే యార్లగడ్డ స్పష్టం చేశారు. దీంతో మరో నెలరోజుల్లోనే అన్ని పనులు పూర్తి చేసుకుని అశోక్ లేలాండ్ అందుబాటులోకి రానుంది.

# నెల్లూరు చేరుకున్న భారత ఉపరాష్ట్రపతి

మొదటి పేజి తరువాయి

అక్షర విద్యాలయం ఆవరణలో ఉన్న స్వామి వివేకానందుని ప్రతిమకు ఉపరాష్ట్రపతి నివాళులు అర్పించారు. అనంతరం అక్షర విద్యాలయం ఆవరణలో ఉన్న సర్దార్ వల్లభ భాయ్ పటేల్ విగ్రహానికి కూడా జగదీప్ ధన్‌ఖడ్ నివాళులర్పించారు. ఆపై అక్షర విద్యాలయంలోని చిన్నారులతో ముచ్చటించారు. వారి సాంస్కృతిక కార్యక్రమాలు ఉపరాష్ట్రపతి, పూర్వ ఉపరాష్ట్రపతి తిలకించారు. ఉపరాష్ట్రపతితో పాటు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి ఆనంరామనారాయణ రెడ్డి అక్షర విద్యాలయాన్ని సందర్శించి.. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. కాగా.. జిల్లాలో పర్యటన నిమిత్తం ఈ రోజు ఉదయం హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయానికి ఉపరాష్ట్రపతి చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి నెల్లూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా వెంకటాచలంలోని అక్షర విద్యాలయం చేరుకుని అక్కడి విద్యార్థులతో ముచ్చటించి.. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం స్వర్ణభారత్ ట్రస్ట్‌లలో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. అనంతరం తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటకు ఉపరాష్ట్రపతి తిరుగు ప్రయాణంకానున్నారు.

# ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలపై మంత్రులతో సీఎం భేటీ..

మొదటి పేజి తరువాయి

సిటీలో పెట్టుబడులు పెట్టాలని దిగ్గజ కంపెనీలను కోరారు. శుక్రవారం దిల్లీలోని తన అధికార నివాసంలో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియూతో ఆయన భేటీ అయిన విషయం తెలిసిందే. ఆ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ త్రినగరానికి అనుబంధంగా నాలుగో నగరం 'ఫ్యూచర్ సిటీ'ని అభివృద్ధి చేస్తోందని, అందుకు అనుగుణంగా పెట్టుబడులు పెట్టాలని కోరారు. అలాగే ఇటీవల అమెరికా, దక్షిణ కొరియా వెళ్లిన సీఎం పలు కంపెనీలకు ఆహ్వానం పలికారు. నాలుగో నగరంలో పెట్టుబడులు గేట్లు తెరిచారు. అక్కడే పలు కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. ఫ్యూచర్ సిటీలో విద్య, వైద్యం, క్రీడలు, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్, స్కిల్ డెవలప్‌మెంట్ సహా పలు రంగాలను విస్తరించనున్నట్లు సీఎం ఇప్పటికే ప్రకటించారు. ఆధునిక సమాజంలో యువతకు అవసరమైన నైపుణ్యాలు అభివృద్ధి చేసేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని కూడా దసరా పండగ రోజు నుంచి ప్రారంభిస్తున్నారు. అందులో భాగంగానే ఆ యూనివర్సిటీ ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్ర, వైస్‌ఛైర్మన్‌గా శ్రీనివాసరాజును నియమించారు. అయితే తాజాగా ఫ్యూచర్ సిటీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, అధికారులతో కలిసి కసరత్తు చేస్తున్నారు.

# ఏపీలో 14 ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేస్తాం.

మొదటి పేజి తరువాయి



ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన సేవలపై పౌర విమానయాన శాఖ దృష్టిసారించింది. రాష్ట్రానికి మరిన్ని ఎయిర్ పోర్టులు తీసుకొస్తామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. కేంద్రమంత్రి పదవి చేపట్టిన తర్వాత తొలిసారి టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యారు. కార్యాలయానికి చంద్రబాబును సాదరంగా ఆహ్వానించారు. తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన రంగం కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఏపీలో విమానయాన రంగ అభివృద్ధి పై విమానయాన శాఖ అధికారులతో చంద్రబాబు, రామ్మోహన్ నాయుడు సుధీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. దాదాపు రెండున్నర గంటలపాటు ఆ సమావేశం జరిగింది.

## 14 ఎయిర్ పోర్టులు

'ఆంధ్రప్రదేశ్‌లో నూతన ఎయిర్ పోర్టుల నిర్మాణం గురించి అధికారులతో చర్చించాం. ఎయిర్ పోర్టుల అభివృద్ధి, హెలికాప్టర్, డ్రోన్ సేవలు, సి ప్లెయిన్, విమాన సేవల పెంపు అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. విమానయాన రంగ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చంద్రబాబు పలు సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన రంగానికి సంబంధించి కీలక అంశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించా. ఏపీలో 14 ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేస్తాం. నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉండడానికి ప్రధాన కారణం చంద్రబాబు. కృతజ్ఞతలు తెలియజేస్తూ నా కార్యాలయానికి ఆహ్వానించా. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఏడు విమానాశ్రయాల్లో కార్యకలాపాలు జరుగుతున్నాయి. విశాఖపట్టణం, విజయవాడ, రాజమండ్రి, తిరుపతి, కర్నూలు, కడప విమానాశ్రయాల్లో రాకపోకలు సాగుతున్నాయి. టెర్మినల్ భవనాల విషయంలో అవసరాల మేర ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై చర్చించాం. కొత్త విమానాశ్రయాల ఏర్పాటు గురించి మాట్లాడాను. రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయిస్తే విమానయాన శాఖ తరపు నుంచి వెంటనే చర్యలు చేపడతాం అని' కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

## 2029లో రాహుల్ గాంధీ ప్రధాని కావడాన్ని ఎవ్వరూ ఆపలేరు..

'కుప్పం, దగదర్తి (నెల్లూరు), నాగార్జున సాగర్, తునిలో కొత్త విమానాశ్రయాల అభివృద్ధి కోసం పలు ప్రతిపాదనలు ఉన్నాయి. తాడేపల్లిగూడెంలో ఉన్న ఎయిర్ స్ట్రిప్ డెవలప్ చేసే అంశం గురించి ఆలోచన చేస్తాం. సీఎం చంద్రబాబు నుంచి వచ్చిన ప్రతిపాదనలకు మా శాఖ నుంచి పూర్తిస్థాయిలో సహకారం ఉంటుంది. పుట్టపర్తిలో ఉన్న ప్రైవేటు విమానాశ్రయాన్ని పబ్లిక్ విమానాశ్రయంగా మార్చే అంశం గురించి చర్చించాం. తూర్పు తీర ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్‌ను లాజిస్టిక్ హబ్‌గా మార్చాలన్నది చంద్రబాబు నాయుడు విజన్. అందుకు విమానాశ్రయాల పాత్ర ప్రధానంగా ఉంటుంది. 30 ఏళ్ల తర్వాత ఏర్పడబోయే పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఇప్పుడే ఆలోచన చేశాం. ఒక్కో విమానాశ్రయానికి వందల ఎకరాల భూమి కావాలి. భవిష్యత్తులో భూములు లభ్యత తక్కువగా ఉంటుంది. భవిష్యత్తు అవసరాల మేరకు కొత్త విమానాశ్రయాల నిర్మాణం చేపట్టాలన్నది సీఎం చంద్రబాబు ఆలోచన. చిన్న విమానాశ్రయాల కనెక్టివిటీ పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వంలో ఉడాన్ పథకం ఉంది. ఆ పథకం ఉపయోగించుకుని రాష్ట్రంలో విమానాశ్రయాల కనెక్టివిటీని మరింత పెంచాలని చూస్తున్నాం. సి-ప్లేన్ పాలసీ ప్రకారం ప్రకాశం బ్యారేజ్ బ్యాక్ వాటర్‌లో వాటర్ ఏరో డ్రోమ్ ఏర్పాటు గురించి చర్చించాం. నాగార్జునసాగర్, కోస్తా తీరంలో చాలా చోట్ల సీ ప్లేన్ సామర్థ్యాన్ని పెంపొందిస్తాం. ప్రతి జిల్లాకు ఒక హెలిపోర్టు ఏర్పాటు చేసి పర్యాటకం, మెడికల్ ఎమర్జెన్సీ సందర్భాల్లో ఆ సేవలు వినియోగించుకునేలా ప్రతిపాదనలు ఉన్నాయి అని' కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వివరించారు.

## రెండేళ్లలో పూర్తి

'విమానయాన రంగానికి సంబంధించి మౌలిక వసతుల ప్రాజెక్టులను రెండేళ్లలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రతి ప్రాజెక్టుకు డెడ్ లైన్ విధించుకొని ఆ ప్రకారం ముందుకెళ్తున్నాం. డ్రోన్లు నా శాఖ పరిధిలోని అంశం. వీటిని వివిధ రంగాల్లో ఎలా ఉపయోగించుకోవాలనే అంశంపై సుదీర్ఘంగా చర్చించాం. ఏపీలో 3 వారాల్లో డ్రోన్లపై ఒక ప్రత్యేక ఈవెంట్ ఏర్పాటు నిర్వహిస్తాం. రోడ్ల తయారీదారులను రాష్ట్రానికి పిలిపించి దేశ స్థాయిలో మెగా ఈవెంట్ నిర్వహిస్తాం. వ్యవసాయం సహా ప్రజాసేవలో డ్రోన్లను విరివిగా వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. రాష్ట్రం గురించి ఆలోచిస్తూనే జాతీయస్థాయిలో విమానయాన రంగాన్ని ఎలా వృద్ధి చేయాలనే అంశంపై చంద్రబాబు నాయుడు సూచనలు చేశారు. దేశాభివృద్ధిలో విమానయాన రంగం ఎంత కీలక పాత్ర పోషిస్తుందో తెలుపుతూ చంద్రబాబు విజన్ వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం శంషాబాద్‌లో శంకుస్థాపన చేశారు. కార్గో సదుపాయాలను దేశంలో మరింత పెంపొందించడం గురించి కూడా చర్చించాం అని' కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతి విమానాశ్రయంలో ప్యాసెంజర్ సదుపాయంతోపాటు కార్గో, ఎమ్వార్వో సదుపాయాలను నెలకొల్పే ప్రతిపాదనలను చంద్రబాబు చేశారు. చంద్రబాబు ఇచ్చిన ప్రతిపాదనలపై మరింత లోతుగా అధ్యయనం చేసి మా శాఖ నుంచి సంపూర్ణ సహకారం అందజేస్తాం. నరేంద్ర మోదీ హయాంలో దేశంలో విమానాశ్రయాల సంఖ్య గణనీయంగా పెరిగింది. 74 నుంచి 150కి పైగా ఎయిర్ పోర్టులను నెలకొల్పాం. ఆంధ్రప్రదేశ్ మాదిరిగా దేశంలో ఇతర రాష్ట్రాలు కూడా "ప్రో యాక్టివ్ గా" ముందుకు వస్తే బాగుంటుంది. అన్ని విమానయాల సంస్థలను సంప్రదించి ఆంధ్రప్రదేశ్‌లో వివిధ నగరాలకు కనెక్టివిటీ పెంచుతాం. విజయవాడ విమానాశ్రయానికి ముంబై నుంచి రెండు, ఢిల్లీ నుంచి ఒకటి, బెంగళూరు నుంచి ఒకటి, విశాఖపట్నం నుంచి ఒక సర్వీసులను త్వరలో ఏర్పాటు చేస్తాం. రాష్ట్ర ప్రభుత్వం భూమి సేకరించి ఇస్తే కేంద్ర ప్రభుత్వమే ఎయిర్ పోర్టుల నిర్మాణం చేపడుతుంది. దాంతో రాష్ట్రంపై ఆర్థిక భారం పడదు. ఆ ప్రతిపాదనలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, ముందుకు తీసుకెళ్లే అంశంపై దృష్టి సారిస్తాం అని' కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.

# రుణమాఫీ జరగలేదని రోడ్డెక్కిన రైతన్నలు..




హైదరాబాద్: కాంగ్రెస్ సర్కార్ చేసిన రూ.2 లక్షల రుణమాఫీ తమకు కాలేదని రాష్ట్రవ్యాప్తంగా పలు గ్రామాల్లో రైతులు శనివారం నిరసనలు తెలిపారు. రుణమాఫీ జరగలేదని రోడ్లపై ముళ్ల కంచెలు వేసి నిరసనకు దిగారు. ఆదిలాబాద్ - జైనథ్ మండల కేంద్రంలో రుణమాఫీ జరగలేదని, రుణమాఫీపై స్పష్టమైన హామీ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. వారికి బీఆర్ఎస్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ యాదవ్ మద్దతుగా నిలిచారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులపట్ల కక్షపూరిత వైఖరితో వ్యవహరిస్తున్నారని ఆయన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని అనిల్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ ధర్నాతో జాతీయ రహదారిపై వందల సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. కాగా.. రుణమాఫీ జరగలేదని ఖమ్మంలో కూడా నిరసనలు కొనసాగాయి. తమకు కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని పలువురు రైతులు ఖమ్మం కలెక్టరేట్ ఎదుట నిరసనలకు దిగారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. సాంకేతిక కారణాలతో కొందరు రైతులకు రుణాలు మాఫీ కాలేదని.. వారంతా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. 100 శాతం రుణాలు మాఫీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. కొన్ని కారణాలతో పలువురు రైతులకు రుణాలు మాఫీ కాకపోయినా.. వారి ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు.

## కాంగ్రెస్ అబద్ధాలు..

కాంగ్రెస్ రూ. 2 లక్షల రుణమాఫీ పేరుతో అబద్ధపు రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. "ఎల్లుండి నుంచి క్షేత్ర స్థాయికి వెళ్తాం. గ్రామ స్థాయి నుంచి రుణమాఫీ కానీ రైతుల వివరాలు సేకరిస్తాం. ముఖ్యమంత్రి, మంత్రుల నియోజక వర్గాల మీద ప్రత్యేక దృష్టి పెడతాం. వివరాలన్నీ వ్యవసాయ శాఖ అధికారులకు, కలెక్టర్లకు అందజేస్తాం. ఆ తర్వాత సచివాలయంలో అధికారులకు ఇస్తాం. అయినా న్యాయం జరగకపోతే ప్రత్యక్ష పోరాటానికి దిగుతాం. రాష్ట్ర వ్యాప్తంగా 40 శాతం మాత్రమే రుణ మాఫీ జరిగింది. ఇంకా 60శాతం మంది రైతులకు కాలేదు. వారంతా వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు" అని కేటీఆర్ పేర్కొన్నారు.

# సింగరేణి సంస్థ భవిష్యత్ ప్రణాళిలు,

మొదటి పేజి తరువాయి

సమర్థులైన సిబ్బంది ఉన్న సంస్థ.. బొగ్గు ఉత్పత్తిలో తిరుగులేని నైపుణ్యం ఉన్న సింగరేణి ఇతర మైనింగ్ రంగాల్లోకి విస్తరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. శని వారం బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో సింగరేణి సంస్థ భవిష్యత్ ప్రణాళిలు, అభివృద్ధిపై జరిగిన సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పెట్రోల్, డీజిల్, బొగ్గు వంటి సాంప్రదాయ ఇంధన వనరులకు కాలం చెల్లుతోంది. భవిష్యత్ అంతా విద్యుత్ బ్యాటరీలే కేంద్రంగా మారబోతున్నాయి. ఈ పరిస్థితుల్లో లిథియం వంటి అనేక మూలకాల అన్వేషణ, వాటిని వెలికితీయడంపై సింగరేణి దృష్టి సారించాలని చెప్పారు.

దారుణం.. తల్లిని పెట్రోల్ పోసి సజీవ దహనం చేసిన కసాయి కొడుకు

సింగరేణి సంస్థ తన మనుగడను కొనసాగిస్తూ ఆస్తులను సంపదను సృష్టించుకోవాలని సూచించారు. తద్వారా రాష్ట్ర ప్రజల సంపదైన సింగరేణి ద్వారా ఉద్యోగ-ఉపాధి అవకాశాల కల్పన జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. సింగరేణి సంస్థ మెటల్స్, నాన్ మెటల్స్ మైనింగ్ లో ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలన్నారు. ఇందుకోసం అవసరమైతే ఒక కన్సెల్టెన్సీని నియమించుకోవాలని సింగరేణి అధికారులకు ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీలో భాగంగా రాష్ట్రంలో ఫ్లోటింగ్ సోలార్, పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ లను ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రికి సింగరేణి అధికారులు వివరించారు. ఇందుకు సంబంధించి పూర్తీ డీపీఆర్ లు రూపొందిస్తున్నామని.. త్వరలోనూ వాటిని ప్రభుత్వానికి అందిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వివరించారు. ఒరిస్సాలోని నైనీ బ్లాక్ లో బొగ్గు ఎప్పటినుంచి ఉత్పత్తి ఆరంభిస్తారని ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు.

# 43 మంది డాక్టర్లను బదిలీ

మొదటి పేజి తరువాయి

అనూహ్య చర్యకు దిగింది. సుమారు 43 మంది డాక్టర్లను బదిలీ చేస్తూ శనివారంనాడు ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు ఆరోగ్య శాఖ నుంచి డాక్టర్ల బదిలీ నోటిఫికేషన్ వెలువడిన వెంటనే వైద్యవర్గాలు, విపక్ష పార్టీల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఏకకాలంలో పెద్దఎత్తున వైద్యులను బదిలీ చేయడం ప్రభుత్వ ప్రతీకార ధోరణకి నిదర్శనమని ఆరోపించాయి. మెడికల్ స్టూడెంట్లు, జూనియర్ వైద్యులు చేపట్టిన నిరసన ఉద్యమంలో పాల్గొన్నందుకు శిక్షగానే 43 మంది వైద్యులను బదిలీ చేశారని, ఈ చర్యను తాము ఖండిస్తున్నమని యూనైటెడ్ డాక్టర్స్ అసోసియేషన్ (యూడీఎఫ్ఏ) ప్రకటించింది. వైద్యుల బదిలీలు పూర్తిగా అన్యాయమని పేర్కొంది. హత్యాచార ఘటనలో బాధితురాలికి న్యాయం, వైద్యుల భద్రత కల్పించాలని కోరుతూ తాము చేస్తున్న డిమాండ్లపై వెనక్కి తగ్గేది లేదని తెలిపింది.

మమత ఫెయిల్యూర్ ఇది.. నిప్పులు చెరిగిన నిర్భయ తల్లి

కాగా, ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనలో న్యాయం జరగాలని గళం విప్పినందుకు ప్రతిగానే 43 మంది వైద్యులను రాష్ట్ర ప్రభుత్వ బదిలీ చేసిందంటూ బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా తప్పుపట్టారు. ఈ ఘటనకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని కోల్‌కతా పోలీసులు బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. బాధితురాలికి న్యాయం జరగాలని దేశంలోని ప్రతి ఒక్కరూ డిమాండ్ చేస్తుంటే, న్యాయం జరిపించడానికి బదులుగా తృణమూల్ ప్రభుత్వం రేపిస్టులను కాపాడుతోందని తప్పుపట్టారు. టీఎంసీ అంటే 'తాలిబాన్ ముఝే చాహియే' అని ఆయన అభివర్ణించారు.

## దేశ ఆర్థిక పరిస్థితిని బలహీన పరచొద్దు : ఉప రాష్ట్రపతి ధనఖడ్

మొదటి పేజి తరువాయి

సరైన విధంగా వినియోగించుకోవాలని భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన నెల్లూరు జిల్లాలో స్వర్ణభారత్ ట్రస్టు 23వ వార్షికోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన వద్ద ఉన్న డబ్బు ఆధారంగా పెట్రోలు కొనుగోలు చేయరాదని, మన అవసరాన్ని బట్టి కొనుగోలు చేయాలని సూచించారు. డబ్బే ప్రధానంగా వీటిని ఇష్టం వచ్చినట్లు మనం వినియోగిస్తే భవిష్యత్ తరాలను మనం కష్టాల్లో పడేసినట్లు అవుతుందన్నారు. సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం దేశ ఆర్థిక శక్తిని బలహీన పరచడం సరికాదని పేర్కొన్నారు. నౌకాశ్రయాల నుంచి ముడి ఇనుము విదేశాలకు ఎగుమతి అవుతుందని, దీనివల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని , దేశంలోని యువతకు ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని అన్నారు. కొంత మంది మాత్రమే లబ్ధి పొందుతున్నారన్నారు. దీన్ని దేశం భరించే పరిస్థితుల్లో లేదని అన్నారు. స్వర్ణభారత్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు వెంకయ్య నాయుడు కన్న కల సాకారమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు దంపతులు, కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ, నిర్మలా సీతారామన్‌తో ముగిసిన చంద్రబాబు భేటీ

అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధానితో పాటు, పలువురు కేంద్ర మంత్రులను శనివారం సాయంత్రం కలిశారు. ప్రధాని నరేంద్ర మోదీ తో భేటీ అయిన చంద్రబాబు మోదీని సన్మానించి రాష్ట్రంలో చేపట్టిన పనుల పురోగతిని, అందుకు కేంద్రం నుంచి కావాల్సిన సహాయాన్ని కోరారు. ఈ సందర్భంగా ప్రధానికి వినతి పత్రం అందజేశారు. రాజధాని అమరావతి నిర్మాణం పూర్తికి, పోలవరం ప్రాజెక్టు కు ఇదివరకే ప్రకటించిన విధంగా ఆర్థిక సహాయాన్ని వెంటనే విడుదల చేయాలని చంద్రబాబు కోరారు. దాదాపు గంటపాటు ఇద్దరి మధ్య చర్చలు జరిగినట్లు సమాచారం . అనంతరం చంద్రబాబు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిశారు. వీరి మధ్య 40 నిమిషాల పాటు సమావేశం కాగా రాష్ట్రానికి అభివృద్ధి, సంక్షేమానికి భారీగా నిధులు కేటాయించాలని కోరారు. అక్కడే ఉన్న ఉక్కు, గనుల శాఖ మంత్రి కుమారస్వామితో చంద్రబాబు సమావేశమయ్యారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో అమరావతికి ప్రత్యేక సహాయంగా రూ.15 వేల కోట్లను ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించిన విషయం తెలిసిందే. రెండు రోజుల పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిన్న(శుక్రవారం) ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఢిల్లీ విమానాశ్రయంలో చంద్రబాబుకు టీడీపీ ఎంపీలు ఘనస్వాగతం పలికారు.

## కాంగ్రెస్ సిద్ధిపేట కీర్తిని మసకబారుస్తుంది : హరీశ్‌రావు



సిద్దిపేట అంటే మంచితనం, అభివృద్ధి, కీర్తికి మారు పేరని.. కాంగ్రెస్ ప్రభుత్వం కీర్తిని మసక బారుస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో అంటే ఏనాడైనా దాడులు చేశామా? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ అరాచకానికి పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సిద్దిపేటకు మంచిదా ? అంటూ నిలదీశారు. కరోనా సమయంలో ఎన్నో కిట్లు పంచాం.. తన పుట్టిన రోజు రక్తదానం వంటి కార్యక్రమాలు చేశామన్నారు. సిద్దిపేట అభివృద్ధి గురించి తాను ఆలోచన చేశానన్నారు. రూ.150 కోట్లతో ఇక్కడ ఏర్పాటు చేసిన వెటర్నరీ కాలేజీని కొడంగల్ తీసుకుపోతున్నారని.. కొత్తది కావాలంటే పెట్టుకో, కానీ ఇక్కడి కాలేజి ఎలా తీసుకువెళ్తారని మండిపడ్డారు. అరాచక శక్తులు లాగా వ్యవహరిస్తున్నారని.. తాను ఎప్పుడు దాడులను ప్రోత్సహించలేదన్నారు. భవిష్యత్‌లోనూ చేయనన్నారు. సిద్దిపేట ప్రజలకు సేవ చేయడమే నా జీవితమన్నారు. ఇదిలా ఉండగా.. హరీశ్ క్యాంప్ ఆఫీస్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడ్డ విషయం తెలిసిందే. ఈ ఘటన అనంతరం హరీశ్‌రావు శనివారం సాయంత్రం సిద్దిపేటకు చేరుకున్నారు. ఆయనకు మద్దతుగా జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తులనుద్దేశించి మాట్లాడారు.

## కోల్ కతా లో జరిగిన ఘటనపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిరసన



ఆత్మకూరు అమరచింత **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** వెస్ట్ బెంగాల్ కలకత్తాలో మహిళ వైద్య విద్యార్థిని పై జరిగిన అత్యాచారాన్ని ఖండిస్తూ ఆత్మకూరు, అమరచింత మండలాల డయాగ్నస్టిక్ సెంటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు చౌరస్తాలో శనివారం నిరసన తెలిపారు. అత్యాచారానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని మరియు వైద్యులకు ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని కోరుతూ అనంతరం కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేందర్ గౌడ్, డాక్టర్ ప్రశాంత్ డాక్టర్ ముజీబ్,డాక్టర్ అనిల్ , డయాగ్నస్టిక్ సెంటర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తిలక్ గౌడ్ , శ్రీనివాసులు,బాబ్జి , శ్యామ్ ,వెంకటేష్,అనిల్, రాజేష్ ,రాజ్ కుమార్ వికాస్ కాలేజ్ విద్యార్థులు,ప్రతిభ పారామెడికల్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రామాంజనేయులు మృతి వైఎస్సార్సీపీకి తీరని లోటు : ఆలూరు సాంబ శివారెడ్డి.



నార్పల, **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** నిదనవాడ గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు యం. రామాంజనేయులు మృతి పార్టీకి తీరని లోటని అనంతపురం వైఎస్సార్సీపీ నేత ఆలూరు సాంబ శివారెడ్డి అన్నారు. శింగనమల మండలం నిదనవాడ గ్రామం రాచేపల్లి పంచాయతీ ఎంపీటీసీ భర్త యం. రామాంజనేయులు(40) నిన్నటి రోజున అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న అనంతపురం వైఎస్సార్సీపీ నేత ఆలూరు సాంబ శివారెడ్డి నిదనవాడ గ్రామానికి వెళ్లి మృతి దేహానికి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి పార్టీ అన్నీ విధాలుగా అండగా ఉందని భరోసా కల్పించారు.

## గంజాయి డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం...

### ఐలు, డివైఎఫ్ఐ ప్రజాసంఘాల పిలుపు....




రామగుండం **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** గంజాయి డ్రగ్స్ మారక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతూ డ్రగ్స్ రహిత ప్రాంతంగా గోదావరిఖని పట్టణాన్ని నిర్మిద్దామని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శైలజ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి సాగర్ యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సే నో టు డ్రగ్స్ , గంజాయి మారక ద్రవ్యాలను నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుదాం వాల్ పోస్టర్లను గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గాంధీ విగ్రహ ఆవరణలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశ వ్యాప్తంగా కూడా ఢిల్లీ నుండి గల్లీ వరకు అన్ని ప్రాంతాల్లో కూడా విచ్చలవిడిగా గంజాయి డ్రగ్స్ దొరుకుతున్నాయని, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఎంతో మంది యువత గంజాయికి బానిసలు అవుతూ ,వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వాళ్లు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఐలు, డివైఎఫ్ఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గంజాయి రహిత పారిశ్రామిక ప్రాంతాన్ని నిర్మించడానికి తమ వంతుగా కృషి చేయడంలో భాగంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో డ్రగ్స్ నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడదామని, నినాదంతో యువతను ఆలోచింపజేసే విధంగా కార్యక్రమాన్ని ప్రారంభించామని ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుత సమాజ పరిస్థితులలో గంజాయి డ్రగ్స్ కు బానిస అయిన యువత అంతా కూడా చెడు మార్గంలో వెళ్తూ హత్యలు, హత్యాచారాలు చేయడానికి కూడా వెనకాడడం లేదు కాబట్టి పెద్దపల్లి జిల్లా యువతతో పాటు పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న యువత వారి తల్లిదండ్రులు మేధావులు అందరూ కూడా డ్రగ్స్ రహిత జిల్లా నిర్మాణానికై చేస్తున్న ఈ పోరాటానికి మద్దతుగా ఉంటూ, యువత యొక్క భవిష్యత్తును వారి ఆశలను కాపాడే క్రమంలో భాగస్వాములు కావాలని వారి సందర్భంగా పిలుపునిచ్చారు. అదే విధంగా యువత తల్లిదండ్రులు కూడా ఎప్పటికప్పుడు వారి పిల్లల యొక్క మానసిక పరిస్థితులను వారి ప్రవర్తనను గమనిస్తూ, ఉండాలని వారిలో ఎటువంటి మానసిక పరిస్థితులు భిన్నంగా కనిపించిన వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు ఎప్పటికప్పుడు వారి అభిరుచులను అలవాట్లను గమనిస్తూ ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐలు రాష్ట్ర కమిటీ సభ్యులు గోషిక ప్రకాష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సురేష్, జిల్లా సహాయ కార్యదర్శిలు కృష్ణ శివకుమార్, సూర్య, ఐలు గోదావరిఖని ఏరియా కమిటీ కార్యదర్శి ఆసంపల్లి రవీందర్, నాయకులు ప్రదీప్, లింగస్వామి షాన్వాస్, శ్రీనివాస్, వరలక్ష్మి, శ్రీలత, రజిత, మహేందర్, సంతోష్, తిలక్, మురళి పాల్గొన్నారు.

## జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారానికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జాన్ వెస్లీ



అమరచింత **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** వనపర్తి జిల్లా వెస్ట్ బెంగాల్ కోల్ కతా లో వైద్య విద్యార్థిని పై జరిగిన ఘటనను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జాన్ వెస్లీ అన్నారు. శనివారం ఆయన వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని జిఎస్ భవన్ లో మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై అత్యాచార ఘటనపై విచారణ జరిపి నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. అత్యాచారంలో ఎంతోమంది ఉన్నా సిబిఐ తో చేసిన విచారించి త్వరగా తేల్చాలని కోరారు కేంద్ర ప్రభుత్వం దేశంలో కుల గణాలు చేయాలని అదేవిధంగా దేశ ప్రజలకు మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని రైతులకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని రైతు ఉద్యమంలో చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని దేశంలో మతసమ్మరసం కాపాడాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి కోరారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ సమగ్రంగా చేయాలని రుణమాఫీ కాని వాళ్లకు విచారించి రుణమాఫీకి అర్హులుగా ప్రకటించి వాళ్ళ అకౌంట్లో రుణమాఫీ డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 26 వేల కోట్లు బడ్జెట్ కేటాయించి వీటిలో 18 వేల కోట్లు మాత్రమే విడుదల చేసి మిగతావి చేయలేదని ఆరోపించారు. అదేవిధంగా జూరాల ప్రాజెక్టుకు సంబంధించి తొమ్మిది టీఎంసీలు సామర్థ్యం గల ప్రాజెక్టులు ఇప్పుడు వాటిలో మట్టి పేరుకుపోయి ఆరు టీఎంసీలు మాత్రమే నీటి నిలువ ఉందని ఆయన అన్నారు.ప్రభుత్వం వెంటనే పూడిక తీతకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ గోపి మండల కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటేష్ ఆర్ ఎన్ రమేష్ ఎస్ అజయ్ బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# దేశమంతా జెండా పండుగ సంబరాలు.

**- అయితేనేమి మాకు స్వేచ్ఛ స్వాతంత్రాలు ఇప్పటికీ లభించలేదు .**

**-అన్నపురాసులు ఒకచోట..ఆకలి కేకలు మరొక చోట...**

**-మింగ మెతుకు లేని వాళ్ళు కొందరైతే మీసాలకు సంపెంగ నూనె తో విరాజిల్లే వాల్లు మరికొందరు.**

**-అణచివేత,నిర్బంధం,దోపిడీ మమ్ముల వెంటాడుతుంటే ప్రజాస్వామ్య దేశమని ఎలా అంగీకరిస్తం ?**

**-వడ్డేపల్లి మల్లేశం**

కరీంనగర్ బ్యూరో,**ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** అన్నపురాసులు ఒకచోట ఆకలి కేకలు మరొక చోట... మింగ మెతుకు లేని వాళ్ళు కొందరైతే మీసాలకు సంపెంగ నూనె తో విరాజిల్లే వాల్లు మరికొందరు.కొద్దిమంది చేతుల్లో సంపద కేంద్రీకరించబడి పెట్టుబడిదారుల అండతో పాలకవర్గాలు పేద వర్గాలను వంచిస్తూ కనీసం మనుషులుగా చూడకుండా వెలివేస్తున్న సందర్భాలు అనేకం.పైగా సంపన్న పారిశ్రామిక వర్గాలకు దేశ సంపదను పేద ప్రజల కష్టార్జితాన్ని అప్పనంగా కట్టబెడుతున్న తీరు సిగ్గుచేటు కాక మరేమిటి ? హక్కులకై ప్రశ్నించినా, తమ వాటా కోసం డిమాండ్ చేసినా, వాస్తవాన్ని నోరు విప్పి మాట్లాడినా జీర్ణించుకోలేని పోలీసు, పాలకవర్గాలు, అధికార యంత్రాంగం ఉగ్రవాదులు తీవ్రవాదులు దేశద్రోహులు అనే ముద్ర వేసి అక్రమ కేసులు బనాయించుతున్న తీరు హాస్యాస్పదం . దేశవ్యాప్తంగా స్వాతంత్ర సంబరాలు జెండా పండుగ ముసుగులో కొనసాగుతున్న ఆ పండుగ ఫలితాలను అనుభవించనటువంటి పేద అట్టడుగు సామాన్య వర్గాలు మాత్రం తమకు ఇంకా స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు రాలేదని ప్రస్తుతం అమలవుతున్నటువంటి స్వతంత్రం ఒక ఊహ బూటకం మాత్రమేనని నిరసన వ్యక్తం చేస్తున్నారు, నిజమైన స్వాతంత్రం కోసం తిరిగి మరో పోరాటం కావాలని ఆరాటపడుతున్నారు ."ఈ నేపథ్యంలో ఈ దేశంలో స్వాతంత్రం వచ్చింది భూస్వాములు పెట్టుబడిదారులు సంపన్న వర్గాలు పారిశ్రామికవేత్తలు తోటి వర్గాలను పీడించి దోపిడీ చేసి అణచివేసి నిలువ నీడ లేకుండా చేస్తున్నటువంటి కొన్ని వర్గాలకు మాత్రమే ." ఈ దేశ రాజ్యాంగ పలాలు సామాన్యులకు అందనప్పుడు స్వాతంత్రాన్ని అంగీకరించడానికి పేద వర్గాలు సిద్ధంగా ఉండరు కదా! అందుకే తమ ఆవేదనను ,నిరసనను, అవిశ్వాసాన్ని నిర్భయంగా వ్యక్తం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఆ నిరసన ప్రతిఘటన నుండే పాలకవర్గాలకు స్పృహ ,సోయి ,బాధ్యత వస్తుందని ఆశిద్దాం. జ్ఞాని జైల్ సింగ్ ఈ దేశ రాష్ట్రపతిగా కొనసాగిన కాలంలో స్వతంత్ర భారతదేశంలో దేశాధినేతగా ఉండి కూడా చేసిన వ్యాఖ్యలు ఈ దేశం యొక్క అసమానతలు దోపిడీ వివక్షతకు అద్దం పడుతున్నాయి. "ప్రజల యొక్క కనీస అవసరాలు తీరనంతవరకు, స్వాతంత్రాన్ని అనుభవించి తమ హక్కులకై పోరాడగలిగే స్వేచ్ఛ లేనప్పుడు , అసమానతలు అంతరాలు కొనసాగుతూ రాజ్యాంగం ఒక మిధ్యగా అమలైన సందర్భంలో ఈ దేశంలోని కోట్లాది సగటు జీవులకు స్వాతంత్రం రానట్లే ". సహజంగా ఉండే పాలకవర్గ స్వభావానికి భిన్నంగా రాష్ట్రపతిగా ఈ మాటలు ఈ దేశ వాస్తవ పరిస్థితులకు అద్దం పడుతుంటే ప్రస్తుత పాలకులు మాత్రం అంగీకరించడానికి సిద్ధంగా లేరు అనేది నగ్న సత్యం.

### సగటు జీవుల ఆవేదనలో అసహనం

"74సంవత్సరాల గణతంత్ర దేశంలో నాకు స్వాతంత్రం రానే రాలేదు . హక్కుల కోసం , ఆకాంక్షలు ప్రయోజనాల కోసం నోరు తెరిచి మాట్లాడే హక్కు , పిడికిలెత్తి నినదించే పోరాట స్ఫూర్తి కి అనేక ఆటంకాలు ఉ0టే నేను కోరుకునే స్వేచ్ఛ నేటికీ రా కదా ! స్వతంత్ర భారతదేశమా!!! పేద వర్గాల పట్ల ఇంతటి వివక్షత తగునా? ఆకృత్యాలు అరాచకాలు దోపిడీ, పీడన ప్రధాన లక్ష్యాలుగా కొనసాగుతున్న ఈ దేశ పాలనలో గాలి గట్టిగా పీల్చు కున్న నేరమేనా? పాపిష్టి పాలకులు బడా నేరస్తులైన చట్టసభల సభ్యుల మధ్యన. తెల్లవాడి నుండి నల్లవాడికి అధికార మార్పిడి జరిగిందే తప్ప స్వావలంబన , ఆత్మగౌరవం ఈ దేశ ప్రజలకు ఇప్పటికీ అందలేదు." ఎలుకలను తినేవాడి నుండి ఏనుగుల్ని తినేవాడికి దేశ అధికార మార్పిడి జరిగిందే తప్ప వికషిత్ భారత్, దేశభక్తి, ప్రజల విశ్వాసాలు, దైవభక్తి ముసుగులో, మతాల మంటల్లో , కులాల కు0పట్లలో అమాయక ప్రజల దేహాలు ఖాళీ బూడిద అవుతుంటే ఇది మామూలే అని పెదవి విరిచిన పాలకులున్నదేశం మనది. మానవాక్రమ రవాణా, అత్యాచారాలు, అర్ధరాత్రి డ్యూటీలో ఉన్న మహిళా డాక్టర్ను గ్యాంగ్ రేప్ చేసి హత్య చేసిన దుర్మార్గులున్న దేశంలో పాలకులు కూడా వాళ్లకే మద్దతు ఇవ్వడం విచారకరం . అభివృద్ధి పేరుతో ప్రైవేటీకరణను ప్రోత్సహించి ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేసి దేశ సంపదని కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న పాలకులు న్యాయస్థానాలకు కూడా సంకెళ్లు వేస్తూ ఉంటే కనీస న్యాయాన్ని అయినా అందించాలనే స్పృహ ఉన్న న్యాయవాదులు న్యాయమూర్తుల సంగతి ఏమిటి ? నల్ల చట్టాల ముసుగులో దేశద్రోహం నేరంతో ప్రజల పక్షాన ప్రశ్నించిన పాపానికి మేధావులు హక్కుల కార్యకర్తలను జైలు పాలు చేస్తూ అమరవీరులను చేస్తుంటే ఈ దేశంలో ఇప్పటికీ స్వాతంత్రం లేనేలేదు. స్వాతంత్రం వచ్చిందని అంటే అది పెట్టుబడిదారులు, భూస్వామ్య వర్గాలు, నేరస్తులు, దోపిడి దొంగలు, అత్యాచార కామాంధులకు మాత్రమే. .. ఈ డి, ఐటి, సిబిఐ దాడులతో ఈవీఎంల జిమ్మిక్కులతో పాలక వర్గాల రాజకీయం ఇప్పుడు సేవకులు కాదు డబ్బులున్నోడే రాజ్యమేలాలనే దు డ్డు కర్ర న్యాయం అమల్లోకి వచ్చింది. "నిజాయి తీపరులైన సమర్థులైన పేదోళ్లకు బడుగు బలహీన వర్గాలకు చట్టసభల్లోనూ స్థానిక సంస్థల్లోనూ అధికారం ఇవ్వడానికి బిచ్చమేసినట్లు వ్యవహరిస్తున్న పాలకవర్గాల పాలనలో మాకింకా స్వాతంత్రం రాలేదు." . "మేం కోరుకునే స్వాతంత్రం మెజారిటీ ప్రజల చేతిలో అధికారం ఉండాలి , మేమెంతో మాకు అంత వాటా దక్కాలి , ఈ దేశ సంపద ప్రజలందరికీ చెందాలి, అణచివేత వివక్షత పీడనలేని సమానత్వం సా కారం కావాలి . మరింత మెరుగైన సమాజ నిర్మాణం కోసం రాజ్యాంగ పీఠికలో పొందుపరిచిన స్వేచ్ఛ, న్యాయం, సార్వభౌమాధికారం, సౌభ్రాతృత్వం , సామ్యవాదం దేశమంతా విస్తరిల్లాలి.ఆ ఆనవాళ్లు ఏమాత్రం లేని ఈ దేశంలో 77 సంవత్సరాలు ముగిసినంత మాత్రాన స్వాతంత్రం వచ్చిందని నమ్మడానికి సామాన్య ప్రజలు సిద్ధంగా లేక పోవడమే కాదు విసుక్కుంటున్నారు.... ఎదురు తిరుగుతున్నారు ... "ఎవలురా స్వతంత్రం వచ్చిందని నినదిస్తున్న వాళ్లు" అని హెచ్చరించడానికి సిద్ధంగా ఉన్నారు.సామాన్యుల మేధావుల హక్కుల కార్యకర్తల అసహనాన్నీ పరీక్షిస్తే రాబోయేది గడ్డు కాలమే పాలకులకు పరేషానే.

## నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన చేరాలు కి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు



హసన్ పర్తి మండలం **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** హసన్ పర్తి నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన సిఐ చేరాలను హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సిఐ చేరాలకు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు తంగళ్ళపల్లి తిరుపతి,మహిళా మండల అధ్యక్షురాలు జోరుక పూల. మడిపల్లి మాజీ సర్పంచ్ విజయ్. కాంటెస్ట్ జెడ్పిటిసి రేణి కుంట్ల అశోక్, మాజీ ఉపసర్పంచ్ బాల్సకూరి శ్రీనివాస్, 65 డివిజన్ సెల్ అధ్యక్షులు పోలేపాక అశోక్, కోడెపాక రాజు మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అన్వర్, వట్టే బుచ్చిరెడ్డి, కాంటెస్ట్ సర్పంచ్ చందరాజు, సంతోష్,గట్ల సాంబయ్య, నరేందర్, తదితరులు పాల్గొన్నారు

## గౌలిదొడ్డి ప్రతిభ (సిఓఇ) సీనియర్ - బెస్ట్ ప్యాకల్టిని యదావిధిగా కొనసాగిస్తాం

### డాక్టర్ విఎస్ అలుగు వర్షిణి ఐఎయస్,




హసన్ పర్తి మండలం **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** హైదరాబాద్ లోని డిఎస్ఎస్ భవన్,మాసబ్ ట్యాంక్ లో ప్రగతిశీల తల్లితండ్రుల సంఘం (పిపిఎల్) రాష్ట్ర కమిటీ,గౌలిదొడ్డి మరియు కోడింగ్ పాఠశాల /కళాశాలల తల్లితండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి గురుకులాల కార్యదర్శి డాక్టర్ వి ఎస్ అలుగు వర్షిణి ఐఎయస్,ఈవిధంగా మాట్లాడుతూ సిఓఇ ప్రతిభ గురుకుల పాఠశాల/కళాశాల గౌలిదొడ్డి లో పనిచేస్తున్న సీనియర్ ఫాకల్టీ మరియు గెస్ట్ ప్యాకల్టిని యదావిధిగా కొనసాగిస్తాం అవసరమనుకుంటే ఇంకా నైపుణ్యం కలిగిన ప్యాకల్టిని తీసుకుంటా జెఈఈ,ఐఐటీ లో గతంలో కంటే ఎక్కువగా ఉత్తీర్ణత శాతం రావడానికి కృషిచేస్తా మన గురుకులాల్లో చదివి మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవత్ రెడ్డితో మాట్లాడి వారిని సత్కరించి లాప్ టాప్ లు కూడా అందిస్తాం,అలాగే మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,మన సొసైటీకి మంచి పేరు ప్రతిష్టలు రావడానికి కృషి చేస్తానని తెలిపారు,తెలంగాణ వ్యాప్తంగా నడుస్తున్న మిగతా ప్రతిభ (సిఓఇ) గురుకుల పాఠశాల/కళాశాలలో పని చేయడానికి సీనియర్ ప్యాకల్టిని తీసుకుంటా మంచి రిజల్ట్ వచ్చేటట్లు చూస్తా అని అన్నారు విద్యార్థులు తల్లితండ్రులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు అని బరోసా ఇచ్చారు. అలాగే పిల్లలలో దాగిఉన్న రుగ్మతలను తొలగించడానికి ప్రతి గురుకులానికి ఒక సైకాజిలిస్ట్ ను నియమిస్తాను,కోడింగ్ మరియు ఫైన్ ఆర్ట్స్ స్కూను యదావిధిగా కొనసాగిస్తాం,అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నడుస్తున్న ప్రతి గురుకులంలో మంచి రిజల్ట్ వచ్చేటట్లు చూస్తా అని అన్నారు విద్యార్థులకు మంచి ఆరోగ్యం,మంచి ఆహారం అందిస్తా ఎవరికైనా అనారోగ్యంగా ఇబ్బంది ఉంటే మంచి ప్రభుత్వ సీనియర్ డాక్టర్లచే చికిత్సా చేయించుతాను అవసరమనుకుంటే మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని నిమ్స్ దవాఖానలో చికిత్స చేయించి మంచి ఆరోగ్యం అందిస్తా అని తల్లితండ్రులకు మనో ధైర్యం,బరోసా కల్పిస్తామని తెలియజేశారు.వి ఎస్ అలుగు వర్షిణి ఐఎఎస్ కార్యదర్శి కి ఈసందర్భంగా ప్రగతిశీల తల్లితండ్రుల సంఘం (పిపిఎల్) రాష్ట్ర కమిటీ పక్షాన మరియు తల్లితండ్రుల పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపారు, ఈ సమావేశంలో శ్రీ హన్మత్ నాయక్ అడిషనల్ కార్యదర్శి, ప్రగతిశీల తల్లితండ్రుల సంఘం (పిపిఎల్) రాష్ట్ర కన్వీనర్ చాతల్ల సదానందం, కో-కన్వీనర్ పత్రి లలిత, రాణి,గడప రాజు,బానోత్ రాంబాబు చాతల్ల వేణుగోపాల్, నాయక్,సుష్మిత,మోహన్, గోపాల స్వామి,గోపాల్ రెడ్డి, స్వామి,తదితర నాయకులు, తల్లితండ్రులు పాల్గొన్నారు ఇట్లు చాతల్ల సదానందం రాష్ట్ర కన్వీనర్ ప్రగతిశీల తల్లితండ్రుల సంఘం (పిపియల్-ఎస్ యన్)

## ఐఎంఏ రేపల్లె బ్రాంచ్ తరపున ఆర్డీవో గారికి నెంబర్ మెమరాండం అందజేయటం

రేపల్లె **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** రేపల్లె బ్రాంచ్ ఐఎంఏ బ్రాంచ్ ప్రెసిడెంట్ గారైనా డాక్టర్ ఎన్.బి రాజేంద్రప్రసాద్, సుమ నర్సింగ్ హోమ్ నుండి ఆర్డిఓ ఆఫీస్ కి ఐఎం ఏ డాక్టర్లు ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా ఆగస్టు 9వ తేదీన మూడు గంటలకు అమానుష అత్యాచారం హత్య అందరికీ హృదయాలలోకలత కలిగింది. వైద్య విద్యార్థి హత్యను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని 17 తారీకు ఉదయం 6 గంటల నుండి 18.08.2024 ఉదయం 6:00 %ఖఎ% సాధారణ వైద్య సేవలు నిలిపి వేయడం జరిగింది. ఎమర్జెన్సీ కేసు మాత్రమే తీసుకొనబడును ఐ ఎం ఎ డాటర్ లు ఈ అమానుష సంఘటనకు ప్రెసిడెంట్ నర్సింగ్ హోమ్ అయిన సుమా నర్సింగ్ నుండి సభ్యులు ర్యాలీగా బయలుదేరి ఆర్డిఓ ఆఫీసులో ఆర్డీవో కు తహసీల్దార్ శ్రీనివాసరావు కు మెమొరండం ఇప్పించడం జరిగింది. దీంతో పాటు రైతు కూలీ సంఘం నాయకురాలు ఇతర మరియు ఇతర మెడికల్ బిల్లు సభ్యులు వచ్చిన వాళ్ళందరికీ కృతజ్ఞతలు తెలియజేయడమైనది .ఈ కార్యక్రమంలో డాక్టర్ వసంతం వీర రాఘవయ్య ,సెక్రటరీ ఇండియన్ మెడికల్ అసోసియ రేపల్లె బ్రాంచ్...

## నిజాంపట్నం సామూహిక ప్రభుత్వ వైద్యశాలలో సమస్యలు

రేపల్లె **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను శుక్రవారం రేపల్లెలోకలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన నిజాంపట్నం ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు ఈ సందర్భంగా హాస్పటల్లో మౌలిక వసతులు లేవని ప్రతినిత్యం హాస్పటల్ కి వచ్చే రోగుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో హాస్పటల్లో త్రాగునీటి కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని మరియు విద్యుత్ అప్రకటిత కోతలతో అంతరాయం కలిగి ఆపరేషన్ చేయాలంటే ఇబ్బందికరంగా ఉంటుందని అందుకే జనరేటర్ సౌకర్యం కల్పించాలని మరియు పేషెంట్లకు ఇప్పుడు ఉన్న గదులు సరిపోవటం లేదని అదనపు గదులు నిర్మించాలని మరియు డాక్టర్లకు సిబ్బందికి మరుగుదొడ్లు నిర్మించాలని మంత్రి అనగాని దృష్టికి తీసుకువెళ్లి అర్జి ఈయటం జరిగిందన్నారు. స్పందించిన మంత్రి అనగాని త్వరలో సమస్యలన్నీ పరిశీలించి పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో నిజాంపట్నం డాక్టర్లు చిన్న గురువులు, రత్నకుమారి, నగరం ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు ఉన్నారు.

## ఈ నెల 20 వతేధి నుండి మండలంలో ఆధార్ క్యాంప్ లు




రేపల్లె **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** మండలంలో ఈ నెల 20 వ తేదీ నుండి 25 వ తేదీవలరు ఆధార్ క్యాంప్ లు జరుగు తాయని ఎంపీడీవో శివపార్వతి తెలియజేశారు శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు 5 వయసు కలిగిన పిల్లలకు కొత్త కార్డుకు నమోదు చేయడం జరుగు తుంది అని తెలిపారు పాత కార్డులో అడ్రస్ మార్పులు ,తప్పులు సరిజేసుకో వ చ్చు నోన్నారు ఈ కార్యక్రమంలో ఇ ఓ పి ఆర్ డి మల్లి కార్జునరావు పాల్గొన్నారు

## షరతులతో సంబంధం లేకుండా 2 లక్షల వరకు రుణమాఫీ చేయాలి : ఏఐపీకేఎస్ డిమాండ్



అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** రాష్ట్ర ప్రభుత్వం షరతులతో సంబంధం లేకుండా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు కే రాజన్న ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్ లు డిమాండ్ చేశారు. శనివారం అమరచింత పట్టణంలోని యూనియన్ బ్యాంక్ వద్ద వివిధ గ్రామాల రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణమాఫీ కోసం అన్యక నిబంధనలను పెట్టి రైతులను ఇబ్బంది గురిచేస్తున్న ప్రభుత్వం మరోసారి పునరాలోచించుకోవాలని అన్నారు. వివిధ గ్రామాల నుండి రైతులు రుణమాఫీ కోసం బ్యాంకు చుట్టూ తిరుగుతున్నారని రుణమాఫీ కాకపోవడంతో అనేక ఇబ్బందుల గురవుతున్నారని అన్నారు. రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలని డిమాండ్ చేశారు బ్యాంకు పాస్బుక్ పట్టాదారు పాసుబుక్కు ఆధారంగానే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అరకు రుణమాఫీ చేసి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ప్రభుత్వం రుణం తీసుకున్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నూతన సి ఐ ని కలిసిన ఎం జె ఎఫ్ కమిటీ సభ్యులు





హసన్ పర్తి మండలం **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం పోలీస్ స్టేషన్ లో నూతన భాద్యతలు చేపట్టిన సి ఐ చేరాలు కు హసన్ పర్తి మండల మాదిగ జర్నలిస్ట్ ఫోరం కమిటి సభ్యులు కలసి శాలువాతో సన్మానించి బొకే తో అభినందించారు. వీరిలో అధ్యక్షుడు సింగారపు బాబు, కమిటి అధ్యక్షుడు సందెల రాజు, రేనుకుంట్ల దుర్గాప్రసాద్, రామంచ మధుకర్, కొడేపాక శ్రీకాంత్, బొక్కరాజు, ఓదెలు మరియు కమిటి సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ కార్మికులకు ప్రతినెల 5వ తారీఖు లోపే వేతనాలు ఇవ్వాలని, పుల్ల అశోక్



హసన్ పర్తి మండలం **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** హసన్ పర్తి -వరంగల్ హనుమకొండ గ్రేటర్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, స్వచ్ఛ ఆటో కార్మికులు, మలేరియా కార్మికులు, హార్టికల్చర్ కార్మికులకు ప్రతి నెల ఐదవ తేదీ లోపే వేతనాలు ఇవ్వాలని, ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ధర్నాలకు పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా హసన్ పర్తి లోని 66వ డివిజన్లో, 55వ డివిజన్లో, నిరసన ధర్నాలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క ధర్నాకి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుల్ల అశోక్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ , మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపాలిటీలో పని చేస్తున్న ఇతర విభాగాల కార్మికులకు నెలనెలా జీతాలు సక్రమంగా ఇవ్వకుండా, ఇవ్వాల్సిన, పనిముట్లు, పరికరాలు, యూనిఫామ్ లు, చీపుర్లు, రైన్ కోట్సు, సక్రమంగా ఇవ్వకుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు అనేక కష్టనష్టాల కోర్చుకొని,ఎండకి ఎండుతూ,వానకు తడుస్తూ, చలికి వణుకుతూ,పనులు చేస్తూ ఉంటే వారి పైన అధికారులు వేధింపులు, చీదరింపులు,బెదిరింపులు చేస్తున్నారని విమర్శించారు, మున్సిపల్ అధికారుల టార్చర్ కి మున్సిపల్ కార్మికులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని, భయంతో పనిచేస్తున్నారని విమర్శించారు. కావున ఇప్పటికైనా మున్సిపల్ కార్మికులపై పని భారాలు వేయకుండా,వేధింపులు ఆపాలని, ప్రతినెలా ఐదో తారీకు లోపు వేతనాలు ఇవ్వాలని లేనట్లయితే, సెప్టెంబరు 6 నుండి సమ్మె కైనా సిద్ధమని పుల్ల అశోక్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ యూనియన్ మండల అధ్యక్షులు రేణికుంట్ల సురేష్ ,కార్యదర్శి నాగరాజు, శ్రామిక మహిళ నాయకురాలు శ్రీలత, మండల కమిటీ సభ్యులు పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





జీలుగుమిల్లి **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం పంచాయతీ లో కొలువై ఉన్న కోదండ రామాలయంను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సందర్శించి, శ్రీ రాములవారిని దర్శనం చేసుకొని జనసేన నాయకుల మొక్కును చెల్లించారు. తరువాత కామయ్యపాలెం -జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో విద్య - ఆరోగ్యం - ఆహారం గురించి నేరుగా వారితో సంబాశించారు, తథానంతరం ప్రాంగణంలో మమత మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ - జంగారెడ్డిగూడెం వారిచే నిర్వహిస్తున్నటువంటి ఉచిత రక్తదాన శిబిరలను పరిశీలించి, బీపీ టెస్ట్ చేయించుకున్నారు, శిబిరానికి వచ్చిన ప్రజాలను పరామర్శించి, ఇంతటి గొప్ప కార్యానికి నిర్వాహస్తున్నాటివంటి మమత హాస్పిటల్ యాజమాన్యం కు కృత్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి మండలప్రెసిడెంట్ పసుపులేటి రాము టౌన్ ప్రెసిడెంట్ మధు కొయ్యలగూడెం ప్రెసిడెంట్ తోట రవి టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీను జనసేన కామయ్యపాలెం అధ్యక్షులు బండారు అనిల్ టీడీపీ ఎంపీటీసీ నాలి శ్రీను టీడీపీ ప్రెసిడెంట్ చీమకుర్తి శ్రీను అంకంపాలెం జనసేన ప్రెసిడెంట్ వేమా కృష్ణ కూటమి నాయకులు పాల్గొన్నారు...హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ వల్లూరి రవితేజ సీఈఓ, డాక్టర్ సాయి నందన్ రెడ్డి, డాక్టర్ వి నాగేంద్రబాబు, డాక్టర్ శిరీష, డాక్టర్ జ్యోతిష్ణ రాణి, డాక్టర్ శ్రావణ చంద్ర, డాక్టర్ ఉప్పులూరి శ్వేత, డాక్టర్ రాంజీ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు

## ప్రారంభానికి సిద్ధమైన పదివేల మెట్రిక్ టన్నుల గోదాం

### గత సంవత్సరం శంకుస్థాపన చేసిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సాయి చంద్



అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం ప్రారంభానికి సిద్ధమైంది. వనపర్తి జిల్లా అమరచింత మండలం ధర్మపూర్ గ్రామ శివారులో 999 లక్షలు 10 కోట్ల రూపాయలతో ఈ గోదాం నిర్మాణానికి గత సంవత్సరం అప్పటి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ దివంగత నేత తెలంగాణ ఉద్యమ గాయకుడు సాయిచంద్ శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభించిన ఒక సంవత్సరంలోనే గోదాం నిర్మాణం పూర్తయింది. సాయి చందు స్వగ్రామం అమరచింత అమరచింత మండలానికి ఆయన ఈ గోదామును మంజూరు చేయించారు. మంత్రి నిరంజన్ రెడ్డి తో కలిసి శంకుస్థాపనలో పాల్గొన్నారు. గిడ్డంగుల చైర్మన్గా శంకుస్థాపన చేసి ఎమ్మెల్యే అయి గోదామును ప్రారంభిస్తానని అప్పట్లో ఆయన అన్నమాటలు ఇప్పుడు ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. శంకుస్థాపన చేసిన 20 రోజులకే ఆయన గుండెపోటుతో మృతి చెందారు. సొంత మండలానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ఆయన కన్న కలలు కలలుగానే మిలిగిపోయాయని ఈ ప్రాంత ప్రజలు అనుకుంటున్నారు. చైర్మన్ అయ్యి మొట్టమొదటిగా ఆయన గోదామును మంజూరు చేయించారని ఇది ఆయన గుర్తుగా మిలిగిపోతుందని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు.



## వైద్యురాలిపై హత్యాచార ఘటన బాధాకరం

### మాజీ చీఫ్ విప్,దాస్యం వినయ్ భాస్కర్



హసన్ పర్తి మండలం **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** మడికొండ చౌరస్తాలో రాస్తారోకో చేసి, నిరసన తెలిపారు దేశ వ్యాప్తంగా ఉన్న వైద్యుల నిరసనలు, దీక్షలకు బిఆర్ఎస్ పార్టీ మాజీ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మద్దతు ప్రకటించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాజధాని కొలకత్తా లోని ఆర్ జీ కార్ వైద్య కళాశాల,ఆస్పత్రి జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన బాధాకరం సమాజంలో ప్రజలను కాపాడే గొప్ప వృత్తి.వైద్య వృత్తి వైద్యులను దేవుళ్ళుగా కొలిచే సంస్కృతి సమాజం మనది వైద్యులపై దాడులు సమాజానికి ప్రమాదకరం హత్యాచార నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలి దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది కి మద్దతు తెలుపుతున్నాం కొలకత్త డాక్టర్ కి జరిగిన ఘటన పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది వైద్యులకు, వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలి వైద్యులపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించే చట్టాలు తేవాలి జూనియర్ వైద్యురాలి హత్యాచార నిందితులను వెంటనే శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులకు అండగా ఉంటామని హామీ ఇస్తున్నాం కార్యక్రమంలో కార్పొరేటర్లు రాధికా రెడ్డి, బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, రాజు నాయక్, మాజీ కార్పొరేటర్లు నార్లగిరి రమేష్, జోరిక రమేష్, నాయకులు పులి రజినీకాంత్, నరేడ్ల శ్రీధర్, రఘు, గబ్బెట శ్రీనివాస్, బుద్దె వెంకన్న, రమేష్, రామ్మూర్తి, గండు అశోక్ యాదవ్, విద్యార్థి నాయకులు వీరస్వామి, రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పు సింగరేణికి అనుకూలంగా రాలేదు,

**-క్వార్టర్ల పిటీషన్ పై సింగరేణి దుష్ప్రచారం తగదు...**
**-కార్మికులపై సింగరేణి వైఖరి అభ్యంతరకరం**
**-క్వార్టర్స్ పిటీషన్ పై హైకోర్టు సానుకూల స్పందన...**
**-నిష్పాక్షిక ప్రక్రియకై జూనియర్ సివిల్ జడ్జి నియామకం**
**-సింగరేణి తుగ్లక్ చర్యలు మానుకోవాలి...**



రామగుండం **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :**సింగరేణి ఆర్జీవన్ ప్రాంతంలోని క్వార్టర్ల తొలగింపు అంశం రోజుకో మలుపు తిరుగుతున్నది క్వార్టర్ల తొలగింపును వ్యతిరేకిస్తూ బాధిత సింగరేణి కార్మికులు కొందరు హైకోర్టును ఆశ్రయించడంతో గత ఐదు నెలలుగా లక్ష్మీ నగర్ అభివృద్ధి ప్రణాళిక ప్రక్రియకు బ్రేక్ పడింది. గోదావరిఖని లక్ష్మీ నగర్ ప్రాంత అభివృద్ధి ప్రాణాలికలో భాగంగా తీసుకున్న సింగరేణి క్వార్టర్ల తొలగింపు ప్రక్రియపై సింగరేణి కార్మికులు హైకోర్టును ఆశ్రయించి, గత ఐదు నెలలుగా న్యాయపోరాటం చేస్తున్న విషయం విధితమే. ఈ క్రమంలో హైకోర్టు ఎమ్మార్వో ను పర్యవేక్షకునిగా నియమించి సింగరేణి కార్మికులకు క్వార్టర్ల కేటాయింపు చేయాలని సూచించగా కార్మికులు క్వార్టర్లు నివాసయోగ్యంగా లేవని విముఖత చూపించడం, ఎమ్మార్వో సింగరేణికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని హైకోర్టులో అడ్వకేట్ ద్వారా ఆరోపించారు. దీంతో హైకోర్టు గోదావరిఖని జూనియర్ సివిల్ జడ్జిని నియమించి క్వాటర్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని డబ్ల్యూపి18696 ద్వారా తీర్పును వెలువరించింది. కానీ సింగరేణి సంక్షేమ విభాగం మాత్రం కుట్రపూరితంగా ఇట్టి విషయాలన్నింటినీ కప్పిపుచ్చి ఏకపక్షంగా సింగరేణి పక్షాననే హైకోర్టు తీర్పు వచ్చిందని చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నామని, క్వార్టర్ల పోరాట పక్ష బాధ్యులు తోట వేణు తెలిపారు. నగరాభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని రోడ్డు వెడల్పుకు కోసం రోడ్డు సైడ్ ఉన్న క్వార్టర్లు కూల్చివేయబడి అందుబాటులో ఉన్నాయని అయినను సింగరేణి మరియు మునిసిపల్ వారు రోడ్డు వెడల్పు పనులను ఎందుకు ప్రారంభించడం లేదని ఆరోపించారు. సింగరేణి క్వార్టర్లు కూల్చిన స్థానంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ ప్రతిపాదనలకు ఎవరు ఆసక్తి కనపరచనందున ఇప్పటికైనా సింగరేణి తన ప్రతిపాదనను విరమించుకుని కార్మిక పక్షపాతిగా వ్యవహరించాలని హితవు చెప్పారు. రామగుండం ఎమ్మెల్యేను నగరాభివృద్ధిపై కొంతమంది తప్పుడు సూచనలు చేస్తూ, తనకు ప్రజా వ్యతిరేకతను మూటగట్టే పన్నాగాలు చేస్తున్నారని ఈ విషయమై బాధిత పక్షంగా ఎమ్మెల్యే గారితో చర్చల ద్వారా సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తామని తోట వేణు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి శ్రీను, జెర్సన్ రాజు వెంకటేష్, రవితేజ, సాగర్, పార్థసారథి శ్రీనివాస్, జావిద్, పోతరాజు, భాస్కర్ తదితరులు ఉన్నారు

# పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రామగుండం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని గోదావరిఖనికి తరలించాలి...

**-పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ లను మార్చడంతో అవగాహన లోపంతో ఎక్కడి చెత్త అక్కడే ఉండడంతో దుర్వాసనమయం**
**-రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గారిని కోరిన మద్దెల దినేష్, ఏం.ఏ గౌస్ లు...**



రామగుండం **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** గోదావరిఖని ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఈ ప్రాంతంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఎన్నో పోరాటాలు చేసి గత ప్రభుత్వం హయాంలో సాధించుకొని పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోనే రామగుండం సబ్ రిజిస్టర్ కార్యాలయం సంవత్సరనర కాలము నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కొనసాగడం సరికాదని డిఎచ్పిఎస్ రాష్ట్ర నాయకులు మద్దెల దినేష్, ఏఐటీయుసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఏం.ఏ గౌస్ లు శనివారం రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ హర్ష కి వినతి పత్రం ఇచ్చారని తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ. సబ్ రిజిస్టర్ పై అనేకసార్లు అధికారులకు విన్నవించిన అధికారులు పట్టించుకోవడంలేదని, కావున యుద్ధప్రాతిపాదికన గోదావరిఖనికి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తరలించాలని కోరారు. సానిటేషన్ విభాగంలో అవినీతికి పాల్పడుతున్న హెల్త్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న కిరణ్ గారిని తమ విధుల్లో నుండి తొలగించి ,అయిన చేస్తున్న పెట్రోల్, డీజిల్ కుంభకోణంపై సమగ్ర విచారణ చేయాలని కిరణ్ పై ఉన్న అనేక అభియోగాలు రాష్ట్రవ్యాప్తంగా రామగుండం నగరపాలక సంస్థ పరువు పోతుందని ఇష్టానుసారంగా అవినీతికి పాల్పడతుంటే కిరణ్ ని సంబంధించిన అధికారులు కొంతమంది ప్రజాప్రతినిధులు అండగా నిలవడం వారిని ప్రోత్సహించడం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు,ఇప్పటికైనా కిరణ్ ని తొలగించాలని డిమాండ్ చేశారు. రామగుండం నగర పాలకు సంస్థలోని 2020 సంవత్సరంలో అప్పుడు నగర కమీషనర్ ఐఏఎస్ పారిశుద్ధ్య విభాగం కార్మికుల కొరకు ఒక సొసైటీ గ్రూప్ ని ఏర్పాటు చేసి కార్మికుల కోసం వారి అవసరాల నిమిత్తం డబ్బులు పోగు చేసుకునే సొసైటీ గ్రూప్ ఏర్పాటు చేస్తే ఇప్పటివరకు దానిలో ఎన్ని నిధులు ఉన్నాయి...? అవి ఎవరు చూస్తున్నారు...? అందులో ఎంత నిధులు ఉన్నాయిని..? వాటి పై కార్మికులకు తెలియాల్సిన అవసరం ఉందని కావున అట్టి సొసైటీ గ్రూప్ ను చూసుకుంటున్న వారి పై సమగ్ర విచారణ చేయాలని కోరడం జరిగిందన్నారు. అదేవిధంగా గత కొన్ని రోజుల క్రిందట నగరపాలక సంస్థలోని పారిశుద్ధ్య విభాగంలోని పనిచేస్తున్న సూపర్వైజర్లను మార్పు చేయడం వల్ల వారికి ముంపు ప్రాంతాలు, మరియు చెత్తాచెదారంతో రోజు నిండుతున్న డివిజన్లు అవి ఎక్కడున్నాయి, ఎక్కడికి పంపించాలి అనే అవగాహన లేకుండా పోతుంది, కావున డివిజన్లలో చెత్త కుప్పలు పేరుకపోవడంతో ఎక్కడివి అక్కడే ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, సూపర్వైజర్ల మార్పును పునరాలోచన చేయాలని జిల్లా కలెక్టర్ కి తెలియజేయడం జరిగిందన్నారు. వారు కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## గౌరీదేవిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా సుధాకర్, వైస్ చైర్మన్ గా పోచమ్మ






ఎటపాక **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :**లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గౌరీదేవిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు ఏ క గ్రీ వ ం అయ్యాయి. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా గుండె సుధాకర్, వైస్ చైర్మన్ గా పిట్టల పోచమ్మ (గన్నవరం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సుధాకర్ ,పోచమ్మలకు ప్రజా ప్రతినిధులు,ఎంఈఓ , ఉపాధ్యాయులు ,పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు తదితరులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు,సర్పంచ్ ఉలవల శివ కనకరాజు, ఎంపీపీ కంటే రాజు,గన్నవరం ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ, ఎంఈఓ సరియం రాజులు,హెచ్ఎం శేఖర్ , శ్రీశైలం పాఠశాల సిబ్బంది, అమరవరపు రాము,కిషోర్,వసంతాల ప్రదీప్ ,విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు .

## కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలకు తావులేదు



ఆత్మకూర్ **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలకు తావులేదని ఆ పార్టీ మండల అధ్యక్షులు రాయచూరు పరమేష్ అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో వారి విలేకరులతో మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలో యూత్ కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ఆత్మకూరు మండలంలో నలుగురు అభ్యర్థులు పోటీలో ఉన్న సంగతి మీకు తెలిసిందే అని అన్నారు. అయితే మండల కాంగ్రెస్ పార్టీ ఒక నిర్ణయం తీసుకోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీలో వర్గ బేధాలు లేకుండా నలుగురు అభ్యర్థిలో ఎవరు గెలిచినా మన అభ్యర్థి అని భావించి మేము ఎవ్వరికీ ఈ అభ్యర్థి మా అభ్యర్థి అని చెప్పలేము కాబట్టి ఎవరు గెలిచినా మా అభ్యర్థి అని మేము స్వాగతిస్తాం. దయచేసి వర్గ విధాలకు పోకుండా ఒక స్నేహబద్ధమైన వాతావరణం లో మీరందరూ ఒక అభ్యర్థిని గెలిపించుకోవాలని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజు యాదవ్ పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు మాజీ మండల అధ్యక్షులు పరమేష్ పాల్గొన్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెంకయ్య స్వామి గుడి నిర్వాహకుల సహకారంతో 70 మంది నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** దివ్యాంగ్ కక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేము సైతం అనే కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే ఈ మేము సైతం కార్యక్రమంలో భాగంగా మిగిలిన భోజనం కాదు ఎంతమందికి కావాలో అంత మందికి ప్రతి శనివారం మేము వండిస్తాము అని శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు ప్రతి శనివారం మాకు భోజనాన్ని అందిస్తున్నారు భోజనాన్ని ఈ శనివారం ఎప్పటిలాగానే పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ లో 70 మంది నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ పేదలు భోజనాన్ని ఆ దేవుడే పంపినట్లు భావించి అన్నాన్ని వృధా పోనివ్వకుండా సమానంగా పంచుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నరసింహారావు, ఆంజనేయులు, శ్రీను, రాధా, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరులో డాక్టర్ల నిరసన ర్యాలీ.



పొన్నూరు **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** పశ్చిమబెంగాల్ లోని ఆర్ జి కార్ వైద్య కళాశాలలో రెసిడెంట్ వైద్యురాలిపై అత్యాచార ఘటనకు నిరసనగా ఐఎంఏ పిలుపుమేరకు శనివారం పొన్నూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వైద్యశాలల డాక్టర్లు,సిబ్బంది నిరసన తెలిపారు. నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ రేష్మ మాట్లాడుతూ బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలని,ఇటువంటి ఘటనలపై ప్రత్యేక చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు.నిందితులకు కఠిన శిక్ష విధించాలన్నారు.

## 5000 లీటర్ల బెల్లం ఊట స్వాధీనం అధికారులు..



చాట్రాయి,**ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా చాట్రాయి మండలం జనార్ధనవరం గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా సారా కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్టు సమాచారం అందుకున్న, నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, చాట్రాయి ఎస్ఐ స్వామి, యొక్క సిబ్బందితో కలిసి జనార్ధన వరం సారాకేంద్రం పై దాడులు నిర్వహించగా, ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని అతని వద్ద నుండి 15 లీటర్ల నాటుసారా, 30 ప్లాస్టిక్ డ్రమ్ములు, 06 గ్యాస్ బండలు,5000 లీటర్ల బెల్లం ఊట స్వాధీనం చేసుకుని బెల్లం ఊట ను ధ్వంసం చేసి. ముద్దాయి అయినా బజ్జిరి గోపాలకృష్ణ.తండ్రి పెద్దకృష్ణ 28 సంవత్సరములు పోలవరం అనే అతన్ని అరెస్టు చేసి సదరు వ్యక్తిపై చాట్రాయి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లుగా నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ తెలియ చేసినారు.

## రమణీయం కమణీయం వెంకటేశ్వరుడి కళ్యాణం



చొప్పదండి,ఆగస్టు 17 జనం రిపోర్టర్ : చొప్పదండి పట్టణంలో గల శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయంలో శ్రావణ మాసంలో నిర్వహించే శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మ శ్రీ పోలోర్ఘు చరణాచార్యులు చే ప్రాతః కాలమున అభిషేకములు చేసి , విశేష అలంకరణములతో ముస్తాబైన ఉత్సవ మూర్తులకు కళ్యాణోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కులు తీర్చుకున్నారు.కళ్యాణ అనంతరం భక్తులకు అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, మునిగాల సుధాకర్, పోరండ్ల భాస్కర్, ఎలిగేటి రాములు, ఇప్పనపెల్లి సాంబయ్య, నలుమాచు రామకృష్ణ, కత్తి రమేశ్, గొల్లపెల్లి శ్రావణ్, మామిడాల నిరంజన్, కట్ట సత్యం, పోతు రాజు, పిట్టల సత్యం, మల్లేశం, దుంపేటి కొండయ్య, మామిడాల సత్యం, చల్ల అనుష్ పురప్రముఖులు పట్టణ ప్రజలు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా పవిత్ర సంగమం ప్రాంతాన్ని తీర్చిదిద్దుతాం...

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన...



విజయవాడ ఆగస్టు 17 జనం రిపోర్టర్ : దసరా ఉత్సవాలనాటికి నవ హారతులు సిద్ధం చేస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన తెలిపారు, పవిత్ర సంఘం ప్రాంతాన్ని ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి దసరాకి ఉత్సవాలను ప్రారంభిస్తామని ఇబ్రహీంపట్నం సమీపంలోని పవిత్ర సంగమం వద్ద కృష్ణ గోదావరి లకు నవ హారతులను ఇచ్చేందుకు ఏర్పాట్లు పరిశీలించి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన అనుగుణంగా పవిత్ర సంగమం ప్రాంతాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు అన్ని శాఖల సమన్వయంతో దసరా నాటికి ఏర్పాటన్ని పూర్తి చేసి కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆమె తెలిపారు. ఇబ్రహీంపట్నం నుండి పవిత్ర సంగమం వరకు సుమారు ఒకటి పాయింట్ ఏడు కిలోమీటర్ల ప్రధాన రహదారి అభివృద్ధి చేయడంతో పాటు భవిష్యత్తులో రోడ్డు దెబ్బ తినకుండా కాలువగట్లను పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు శానిటేషన్ భక్తుల భద్రతా వంటి అంశాలపై ప్రాధాన్యత ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు, పవిత్ర సంగమం ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది రాష్ట్రాల్లోనే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు పవిత్ర సంగమం ప్రాంతాన్ని సందర్శించే విధంగా అభివృద్ధి చేసేందుకు అన్ని ప్రణాళికలు తీసుకుంటున్నట్లు. భక్తుల్లో ఆధ్యాత్మిక భావం పెంపొందించేలా భక్తి గీతాలు ఏర్పాటు చేయడం విద్యుత్ దీపాలంకరణ చేయడం పోలీసుల పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు ఉండేలా చర్యలు తీసుకున్నట్లుగా కలెక్టర్ జి సుజనా తెలిపారు, జాయింట్ కలెక్టర్ నిధి మీనా, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారావు, కొండపల్లి మున్సిపల్ కమిషనర్ రమ కీర్తన, సి ఆర్ డి ఎస్ సి శివప్రసాద్, ఏపీ టూరిజం జిఎం పి నాగేశ్వరరావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## జూనియర్ డాక్టర్ కు మద్దతు తెలిపిన ఆదివాసి మెడికల్ సిబ్బంది



జీలుగుమిల్లి ఆగస్టు 17 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం జిలుగుమిల్లి పీహెచ్ సిబ్బంది మద్దతు తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమ్మెకు, ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయ్ అసోసియేషన్ వేలేరుపాడు మండలం తరపున మద్దతు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, రాజధాని కలకత్తాలో మెడికల్ హాస్పిటల్ లో డ్యూటీ లో ఉన్న జూనియర్ లేడీ డాక్టర్ పై అత్యాచారం చేసి క్రూరంగా చంపిన ఘటన మన ప్రజాస్వామ్యానికి మరియు మన దేశానికి సిగ్గుచేటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జీలుగుమిల్లి పిహెచ్ నందు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాము. పద్దం రమేష్

## రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ చేసిందంతా మోసమే...

-రైతులకు చేయూత కాదు .. కాంగ్రెస్ చేయిచ్చింది...

-బోనస్ విషయంలోనూ మాట మార్చిన కాంగ్రెస్

-బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు మురళీకృష్ణ కొట్టె



కరీంనగర్,ఆగస్టు 17 జనం రిపోర్టర్ : రైతులకు చేయూత నిచ్చామని చెబుతున్న రేవంత్ ప్రభుత్వం, రుణమాఫీ విషయంలో చేయిచ్చిందని, అరకొర రుణమాఫీ చేసి రైతాంగాన్ని మోసం చేసిందని బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొట్టే మురళీకృష్ణ విమర్శించారు. రైతుల విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందంతా మోసమేనన్నారు.వరి క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి, తర్వాత సన్నవడ్లకే అంటూ మాట మార్చారని మండిపడ్డారు.ప్రస్తుతం వానాకాలం మొదలై 3 నెలలు అవుతున్నా రైతులకు పంటల కోసం పెట్టుబడి సాయం మాత్రం ఊసేలేదన్నారు. రైతులకు ఉచిత పంటలబీమా చెల్లిస్తామని ప్రకటించి, నేడు ఆ మాటే మర్చిపోయారని,కాంగ్రెస్ పార్టీ రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి, నేడు నామమాత్రంగా కొంతమందికే అమలు చేసి మాటతప్పిందన్నారు. కేవలం మూడు విడతల్లో సుమారు రూ. 17 వేల కోట్లతో రుణమాఫీ చేశామని చెప్పి సంబురాలు చేసుకోవడం,రుణమాఫీ చేసిన సందర్భంగా రాహుల్ గాంధీ కృతజ్ఞత సభ అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారని,అసలు కాంగ్రెస్ చేసింది రైతు ద్రోహమేనన్నారు. రాష్ట్రంలో 74 లక్షల మంది రైతులు భూమి కలిగిన వారున్నారు. 69 లక్షల మంది పంట రుణాలు తీసుకున్నారని,64 లక్షల మంది రైతులు అర్హులుంటే.. కేవలం 29 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేయడం హేయనీయమన్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులెవ్వరూ బ్యాంకులకు ఒక్క రూపాయి కట్టవద్దని, డిసెంబరు 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించి,. నేడు రైతాంగానికి ద్రోహం చేసిందన్నారు. అబద్ధాలతో రైతులను ద్రోహం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెబుతారని,.రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చే వరకు బిజెపి పోరాటం కొనసాగిస్తుందని,ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అర్హులైన రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ ఆయన డిమాండ్ చేశారు.బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు సహాయ కేంద్రానికి వినతులు, ఫిర్యాదులు అనేకం వస్తున్నాయని, రుణమాఫీ, రైతు భరోసా అందని రైతులు 8886100097 నంబర్ తో పాటు 9240015247 నంబంర్ కు డయల్ చేసి మీ ఫిర్యాదులను తెలపగలరని రైతులకు ఆయన సూచించారు.

## రైతుల ట్రాక్టర్ బ్యాటరీలు చోరీ



ఎటపాకఆగస్టు 17 జనం రిపోర్టర్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలోని గౌరిదేవిపేట పంచాయతీ గన్నేరుకొయ్యపాడు గ్రామానికి చెందిన ఆకుల వెంకట రామారావు, మొగిలి వెంకన్న రైతుల ట్రాక్టర్ల బ్యాటరీలు శుక్రవారం రాత్రి చోరీకి గురైనట్లు రైతులు తెలిపారు. గతంలోనూ ఇలాంటి దొంగతనాలు మండల వ్యాప్తంగా జరిగాయని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న ట్రాక్టర్ బ్యాటరీల దొంగలను పట్టుకొని తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారిని రైతులు కోరారు.

# 24న విజ్ఞాన్స్ యూనివర్సిటీ 12వ స్నాతకోత్సవం.

పొన్నూరు ఆగస్టు 17 జనం రిపోర్టర్ : ఈనెల 24వ తేదీ శనివారం విజ్ఞాన్స్ యూనివర్సిటీ 12వ స్నాతకోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శనివారం తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ 24న జరిగే 12వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహ ,గౌరవ అతిథులుగా హైదరాబాద్‌లోని ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ఫౌండర్ అండ్ చైర్మన్ దొంతినేని శేషగిరి రావు, హైదరాబాద్‌లోని లోకేష్ మెషీన్స్ ఫౌండర్ ముల్లపూడి లోకేశ్వర రావు, ఇండియన్ కంపోజర్ అండ్ సింగర్ సాలూరి కోటేశ్వర రావు (కోటి) హాజరవుతున్నారని పేర్కొన్నారు.

### 1526 మందికి పైగా డిగ్రీలు అందజేత

12వ స్నాతకోత్సవం సందర్భంగా తమ యూనివర్సిటీ 1526 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనుందని వైస్ చాన్స్‌లర్ తెలిపారు. 12వ స్నాతకోత్సవం సందర్భంగా 26 మంది విద్యార్థులకు బ్రాంచ్‌ల వారీగా అత్యుత్తమ ప్రతిభ చూపిన వారికి బంగారు పతకాలు అందజేస్తామన్నారు. వీటితో పాటు బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ మెడల్, ఎండోమెంట్ అవార్డులు, బహుముఖ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి చైర్మన్ బంగారు పతకం, బెస్ట్ ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, సోషల్ ఎంగేజ్‌మెంట్ అవార్డు, బెస్ట్ లీడర్ మెడల్స్ ఉంటాయన్నారు. వివిధ విభాగాలలో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులకు కూడా ప్రత్యేక బహుమతులు ఇస్తున్నట్లు తెలిపారు.



### ముగ్గురికి గౌరవ డాక్టరేట్లు

12 స్నాతకోత్సవాన్ని పురస్కరించుకుని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వివిధ రంగాలలో వారు అందించిన సేవలు, కృషికు గాను ముగ్గురు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్‌లను ప్రధానం చేయనుందని తెలిపారు. హైదరాబాద్‌లోని ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ఫౌండర్ అండ్ చైర్మన్ దొంతినేని శేషగిరి రావు, హైదరాబాద్‌లోని లోకేష్ మెషీన్స్ ఫౌండర్ ముల్లపూడి లోకేశ్వర రావు, ఇండియన్ కంపోజర్ అండ్ సింగర్ సాలూరి కోటేశ్వర రావు (కోటి)లు గౌరవ డాక్టరేట్‌లు అందుకోనున్నారు. 24 న జరిగే స్నాతకోత్సవ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్, చాన్స్‌లర్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, అకడమిక్ కౌన్సిల్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## తప్పులు లేని ఓటర్ లిస్టును తయారు చేయాలి

తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు




రెపల్లె ఆగస్టు 17 జనం రిపోర్టర్ : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించి తప్పులు లేని ఓటర్ లిస్ట్ లను తయారు చేయాలని తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు తెలిపారు. శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వి ఎల్ వో ల తో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మర్ స్పెషల్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా గ్రామ పట్టణంలో ఓటర్ లిస్టులలో పేర్లు చేర్పించడం చనిపోయిన వారి పేర్లను తొలగించడం మార్పులు చేపులను చేయడం వంటి కార్యక్రమాలు పకడ్బందీగా ఈనెల 20వ తేదీ నుండి అక్టోబర్ 19వ తేదీ వరకు నిర్వహించి ఓటర్ లిస్టు తయారు చేయాలని ఆయన తెలియజేశారు ఓటర్ లిస్ట్ తయారులతో నిబద్ధతతో పనిచేయాలని వారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాంబాబు కార్యాలయ సిబ్బంది బిఎల్వోలు పాల్గొన్నారు

## గాయత్రి డిగ్రీ కళాశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు...



రామగుండం ఆగస్టు 17 జనం రిపోర్టర్ :గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయినులు ఉపాధ్యాయులకు , కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ , ప్రిన్సిపాల్ రవీందర్ లకు సోదరా భావంతో రాఖీని కట్టి నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష, అనే నినాదంతో రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శారదా మాట్లాడుతూ, రక్షాబంధన్ అనేది ఒక రక్షణ బంధమని ఇది ఒక అన్నా చెల్లి, అక్క తమ్ముడి మధ్య జరిగే పవిత్ర బంధానికి ప్రతీకగా జరుపుకునే పండుగ అని, ప్రతి ఒక్కరు సోదర భావంతో ఉండాలని మాట్లాడారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాల్లు శారద, ఆమని, రజిత,రవళి, శ్రీవిద్య, సరస్వతి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా 11 వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



ఆగస్టు 17 జనం రిపోర్టర్ : బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ది.17-08-2024 న “11వ గ్రాడ్యుయేషన్ డే” వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో అచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గౌరవనీయ ఉపకులపతి ప్రొఫెసర్ కె.గంగాధర రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ప్రొఫెసర్ కె.గంగాధర రావు మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరం ముగించుకొని వెళుతున్న విద్యార్థినీవిద్యార్థులుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంజనీరింగ్ విద్యార్థులు తమ నైపుణ్యాలను అంతర్జాతీయ ప్రమాణాలకు మించి మరియు నేటి పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా పెంపొందించుకోవాలని సూచించారు. ప్రస్తుత అధునాతన ఇంజనీరింగ్ విభాగాలైన ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ , మెషిన్ లెర్నింగ్ మరియు డాటా సైన్స్ లో ఉన్న పరిశోధనావకాశాలను వివరించారు. ప్రత్యేకంగా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ భవిష్యత్తులో ఈ ప్రపంచం యొక్క ముఖ చిత్రాన్ని సమూలంగా మర్చబోతున్నదని , ఆ రంగం యొక్క ప్రాముఖ్యాన్ని, అందులో రానున్న వేలాది ఉపాధి అవకాశాలను గురించి విశదీకరించారు .బాపట్ల ఇంజనీరింగ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల లోని సివిల్ ఇంజినీరింగ్ , కంప్యూటర్ సైన్స్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాలు ఇటీవల (నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్) వారిచే అత్యున్నత ప్రమాణాలుగల విభాగాలుగా గుర్తింపు పొందాయని ప్రకటించారు . భవిష్యత్తులో మిగతా అన్ని విభాగాలు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను సాధించేందుకు కృషి చేసి, బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీని దేశంలోని ప్రఖ్యాత విద్యా సంస్థల సరసన నిలిపేందుకు పరిశ్రమించాలని సలహా ఇచ్చారు. బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ శ్రీ మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి కాలం విలువను తెలుసుకోవాలని, ఇతర దుర్వ్యసనాలకు దూరంగ ఉండాలని సలహా ఇచ్చారు. సమయ పాలన ద్వార అసాధ్యమైన ఏ లక్ష్యాన్నైన సాధించగలమని సూచించారు. ప్రతి విద్యార్థి సమయాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఉపాధి అవకశాలను పొందడం ద్వార వారి తల్లిదండ్రులు గర్వించే విధంగా నడచుకోవాలని ఆశావహం వ్యక్తం చేసారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ మాట్లాడుతూ, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలోని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన స్టేట్ అఫ్ ది ఆర్ట్ పరిశోధనాశాలలు మరియు ఇతర అధునాతన సౌకర్యాలను గురించి వివరించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో క్యాంపస్ ప్లేస్మెంట్స్ లో భాగంగా ఉద్యోగావకాశాలు సాధించిన విద్యార్థినీవిద్యార్థులను అభినందించారు.వివిధ విభాగాలలో విద్యనభ్యసించి చివరి సంవత్సరం ముగించుకొని వెళుతున్న విద్యార్థినీవిద్యార్థులు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో తాము ఉన్నత ప్రమాణాల విద్యనభ్యసించినందుకు ఎంతో సంతోషంగాను మరియు గర్వంగా ఉన్నదని ఈ అవకాశం కల్పించినందుకు బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ యాజమాన్యానికి , ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బందికి ఎంతో రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలియజేశారు .ఈ వేడుకలలో బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ గవర్నింగ్ బాడీ మెంబర్స్ , వివిధ విభాగాల డీన్స్ , అసోసియేట్ డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ప్రస్తుత విద్యా సంవత్సరం ముగించుకొని వెళుతున్న విద్యార్థినీవిద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## ఈనెల 20 నుండి 24 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు.



పొన్నూరు ఆగస్టు 17 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు పురపాలక సంఘంలో ఉన్న 17 సచివాలయాల పరిధిలో ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ శనివారం మీడియాకు తెలిపారు. ప్రత్యేక కేంద్రాలలో ఆధార్ లో మార్పులు , చేర్పులు,కొత్త కార్డు నమోదు తదితర సర్వీసులు అందించబడునని ఆయన తెలిపారు. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు కేంద్రాలు పనిచేస్తాయని వెల్లడించారు.

## అన్యాయం జరిగిన కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన

-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...



కుత్బుల్లాపూర్ ఆగస్టు 17 జనం రిపోర్టర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో “ఓసియన్ ఫార్మా కూల్ ప్రైవేట్ లిమిటెడ్” కంపెనీలో కార్మికుడు లింగారెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా నుండి పని చేయడం జరుగుతుంది... ఓసియన్ ఫార్మా కూల్ ప్రైవేట్ లిమిటెడ్ కాంట్రాక్టర్ శంకర్ రావు, ఏదో రకంగా ఇబ్బంది పెడుతూ డ్యూటీ నుంచి తీసివేయడం జరిగింది... లింగారెడ్డి అనే కార్మికుడికి రావలసిన మే నెల వేతనం ఇవ్వకుండా, ఇబ్బంది పెడుతూ నిర్లక్ష్యం చేస్తూ కార్మికునికి వేత్తనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ పంపించేవారు, కార్మికునికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి కార్మికునికి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, ‘ఓసియన్ ఫార్మా కూల్ ప్రైవేట్ లిమిటెడ్, కంపెనీ దగ్గరికి వెళ్లి కాంట్రాక్టర్ శంకర్ రావు మరియు యజమాన్యంతో మాట్లాడి కార్మికునికి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, కార్మికుడు లింగారెడ్డి కి రావాల్సిన మే నెల వేతనం ఇప్పించడం జరిగింది... కార్మికుడు లింగారెడ్డి మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

## డీవీసీ హాస్పిటల్ లో వైద్యుల నిరసన.




పొన్నూరు ఆగస్టు 17 జనం రిపోర్టర్ : పశ్చిమ బెంగాల్ కలకత్తా ఆర్. జి. కర్ వైద్య కళాశాల, ఆసుపత్రి లో పీజీ వైద్య విద్యార్థిని పై జరిగినటువంటి దారుణమైన సంఘటనకు దేశవ్యాప్తంగా డాక్టర్లు ఆందోళనకు దిగారు. ఇందులో భాగంగా ఐ.ఎం.ఏ. పిలుపుమేరకు శనివారం గుంటూరు జిల్లా వడ్లమూడి నందుగల డి.వి.సి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో పనిచేస్తున్న వైద్యులు హాస్పటల్ సేవలు నిలిపివేసి నిరసన చేపట్టారు . హాస్పిటల్ నుండి మెయిన్ రోడ్ వరకు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ లలిత్, డాక్టర్ రజిత, డాక్టర్ సుధా మాట్లాడుతూ డాక్టర్లపై వరుసగా జరుగుతున్న సంఘటనలు బాధ్యులైన వారిని వెంటనే శిక్షించాలని వారి వెనక ఎవరున్నా సరే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . అలాగే దేశవ్యాప్తంగా ఉన్నటువంటి హాస్పిటల్స్ లో కాలేజీల్లో డాక్టర్లకు సరైన సదుపాయాలు కల్పించాలని లేకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ధూళిపాళ్ల జ్యోతిర్మయి, మెడికల్ డైరెక్టర్ చల్లగుండ్ల డాక్టర్ శ్రీనివాస్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ కరణం నవీన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అమరేంద్ర, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ సందీప్, డాక్టర్ మనోహర్, డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ దివ్య, డాక్టర్ శృతి, డాక్టర్ సుష్మ మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లైవుడ్ షాప్ ను ప్రారంభించిన బండి రజిని కుమార్





హసన్ పర్తి మండలం ఆగస్టు 17 జనం రిపోర్టర్ : హసన్ పర్తి మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన కృష్ణాది రాజేష్ తన వ్యాపార నిమిత్తం ఏర్పాటు చేస్తున్న ప్లైవుడ్ షాపును హసన్ పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజని కుమార్ ప్లైవుడ్ షాపును ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాకేష్ తన వృత్తి రీత్యా తన కుటుంబ పోషణ కోసం ఏర్పాటు చేసుకున్న ఈ ప్లైవుడ్ షాప్ లాభాల బాటలో నడవాలని పదిమందికి పని కల్పించే స్థాయికి ఎదగాలని, అలాగే యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసమే చూడకుండా చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని పదిమందికి సహాయ పడాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి పిఎసిఎస్సొసైటీ చైర్మన్ జక్క రమేష్ గౌడ్, వీసం సురేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బండ రత్నాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీరజిత చేరాలు, విశం, సురేందర్, మాజీ సర్పంచ్ శరత్ కుమార్,వేద మూర్తి,తదితరులు పాల్గొన్నారు

# బాధిత మహిళకు న్యాయం జరగాలి వైద్య ఉద్యోగులకు రక్షణ కల్పించాలి

శాంతియుతంగా ర్యాలీ నిర్వహించిన ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సిబ్బంది



రాజవొమ్మంగి, **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో శనివారం కలకత్తా పిజి కార్ మెడికల్ కళాశాల బాధితురాలికి జరిగిన అన్యాయంపై రాజవొమ్మంగి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సుష్మా, డాక్టర్ సరోజ్ ముఖర్జీ,సిబ్బంది సంఘీభావం తెలుపుతూ శనివారం రాజవొమ్మంగి పురవీధుల్లో శాంతియుత ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని,బాధిత మహిళలకు న్యాయం జరగాలని బాధ్యులైన మృగాలను కఠినంగా శిక్షించాలని,వైద్య ఉద్యోగులకు రక్షణ కల్పించాలని నినాదించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు

# డాక్టర్ పై హత్యాచారాన్ని నిరసిస్తూ పీహెచ్సీ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో ప్రదర్శన



వేటపాలెం **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** కోల్కత్తా నగరంలో జూనియర్ డాక్టర్ పై అత్యాచారం, హత్యకు నిరసనగా వేటపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్లు ఆరోగ్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో శనివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వై స్వాతి కిరణ్ మాట్లాడుతూ జూనియర్ డాక్టర్ పై జరిగిన ఘటన అమానవీయ్య హేయమైన చర్యగా తెలిపారు. డాక్టర్ మృతికి వారి కుటుంబ సభ్యులకు పి హెచ్ సి సిబ్బంది ప్రగాఢ సానుభూతి తెలిపారు. నిందితులను కఠిన శిక్ష విధించాలన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ఆరోగ్య సిబ్బందికి మనోధైర్యాన్ని నింపే విధంగా ఆరోగ్య కేంద్రాల వద్ద సెక్యూరిటీ సిబ్బంది నియమించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ సాయి వైష్ణవి, సిహెచ్ఓ గురవమ్మ, సూపర్వైజర్ సుధాకర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాజవొమ్మంగి మండలంలో ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నికలు

-రసవత్తరంగా సాగిన జెడ్పీ హైస్కూల్ ఎస్ఎంసి ఎన్నికలు

-చైర్మన్ గా విజయం సాధించిన మరిచర్ల శ్రీనివాసరావు



రాజవొమ్మంగి,**ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని ఎస్ఎంసి ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి రాజవొమ్మంగి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు రసవత్తరంగా జరిగాయి మూడవ క్లాస్ నుంచి పదవ తరగతి వరకు పోటీ చేసే అభ్యర్థుల మధ్య సంధి కుదరకపోవడంతో ఓటింగ్ పద్దతిలో ఎన్నికలు ఉన్నతాధికారులు,పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహించారు ఒక్కొక్క తరగతి తరపున ముగ్గురు మెంబర్లు గెలవడం జరిగింది మొత్తం 24 మంది మెంబర్లు ఓటింగ్ పద్దతిలో విజయం సాధించారు అనంతరం నిర్వహించిన చైర్మన్ ఎన్నికలో కూర్మాసుల అనురాధ పై మరిచర్ల శ్రీనివాసరావు పన్నెండు ఓట్లు మెజారిటీతో గెలుపొందారు వైస్ చైర్మన్ గా బుంగా సత్యవేణీ పై చీడి వెంకట రమణీ రెండు ఓట్లుతో గెలుపొందారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ అధ్యక్షతన ఎన్నికల సారాంశాన్ని మరియు కమిటీ బాధ్యతలు వివరించి ప్రతిజ్ఞ చేయించారు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా రాజవొమ్మంగి సిఐ ఎన్ సన్యాసినాయుడు ఎస్ఐ వెంకయ్య ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు హైస్కూల్ ప్రాంగణంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు ఈకార్యక్రమంలో ఎంఇఓ సత్యనారాయణ దొర సూరయ్య రెడ్డి డిప్యూటీ తహశీల్దార్ ఎ సత్యనారాయణ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం రాజవొమ్మంగి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన విజయోత్సవ ర్యాలీ నిర్వహించి స్థానిక గ్రామ దేవతైన శ్రీ నూకాలమ్మ తల్లి దర్శించుకుని కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# రక్షాబంధన్ రాఖీ ఉత్సవం నిర్వహించిన కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్



హసన్ పర్తి మండలం **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** హసన్పర్తి 66వ డివిజన్ కేంద్రంలో గల ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు మరియు ప్రభుత్వ కళాశాల యందు ఉపాధ్యాయులు విద్యార్థలతో కలసి భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ రక్షాబంధన్ రాఖీ ఉత్సవం నిర్వహించారు.భాధ్యత యొక్క బందాన్ని గౌరవించటానికి భారతీయులు జరుపుకునే పండుగా రాఖీ అనీ కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ రాఖీ శుభాకాంక్షలు తెలియజేసి అన్నారు.ఈ కార్యక్రమంలో భాజపా రైల్వే బోర్డు మెంబర్ మేకల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి మట్టేడ సుమన్, యువ మోర్చ డివిజన్ అధ్యక్షుడు కుంబార్కర్ సాయి కిరణ్,భాజపా నాయకులు హసన్పర్తి ముదిరాజ్ సంఘం డైరక్టర్ శీలం భిక్షపతి, యువ నాయకుడు మోడం వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వ రుణమాఫీ రైతుల వడ్డీలకే సరిపోయింది..!!

-కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడతల్లో రెండు లక్షల లోపు రుణమాఫీ..!!

-రుణమాఫీ ద్వారా ఆనందంతో ఉన్న రైతన్నలు..!!

-ఏకకాలంలో రుణమాఫీ చేయడం ఓర్వలేక ప్రతిపక్షాల కుట్ర..!!

-గత ప్రభుత్వంలో ధనవంతులకు రైతు బంధు..!!

-కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజమైన రైతుకు రైతుబంధు..!!

-కుమ్మరిగూడ మాజీ ఉపసర్పంచ్ గోపాలకృష్ణ..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** రైతుల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మూడు విడుదలగా లక్ష ఉన్నవారికి ఒక విడతగా లక్ష యాభై వేల లోపు ఉన్నవారికి రెండో విడతగా రెండు లక్షల ఉన్నవారికి మూడో విడతగా ఏకకాలంలో రుణమాఫీ చేయడం ఎంతో ఆనందంచదగ్గ విషయమని నవాబుపేట్ మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామ ఉప సర్పంచ్ గోపాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తూ ఉన్నది అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి వారు ఇచ్చిన ఆ రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది కానీ రైతుల యొక్క ఆశలు మిగలడంతో రైతులు ఎంతో నిరాశ చెందారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో 2 లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన ప్రకారం నేడు రుణమాఫీ చేసి తీరిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రభుత్వం సూచించిన తేదీలోపు రుణమాఫీ అందనివారు ఎవరికైతే రుణమాఫీ రాలేదో అట్టివారు బ్యాంక్ స్టేట్మెంట్ తో సహా సంబంధిత శాఖ వారికి అందించడం కోసం మరొక అవకాశం కల్పించడం ఎంతో ఆనందించదగ్గ విషయమని తెలిపారు. రైతుబంధు విషయంలో గతంలో ప్రభుత్వం ఎవరికి పడితే వారికి రైతుబంధు ఇచ్చిందన్నారు. 10 ఎకరాల పైన భూమి ఉన్న రైతులకు భూస్వాములకు కూడా రైతుబంధు ఇచ్చి గత ప్రభుత్వం ధనవంతులను మరింత ధనవంతులుగా మార్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి ధనవంతునికి రైతుబంధు ఇస్తే మరింత ధనవంతుడు అవుతున్నారు తప్ప పేద రైతుకు రైతుబంధు ఇస్తే పేదవాడి గానే మిగులుతున్నారు కాబట్టి ప్రభుత్వం పది ఎకరాల పైన ఉన్నవారికి రైతుబంధు ఇవ్వకపోవడం మంచిదని అభిప్రాయం తెలిపారు. 20 గుట్టల భూమి ఉన్న రైతుకు రైతుబంధు ఇచ్చి 50 ఎకరాలు భూమి ఉన్న రైతుకు రైతుబంధు ఇస్తే ధనవంతుడు ధనవంతుడు అవుతున్నారన్నారు. 20 గుంటలు ఉన్న రైతు మరింత పేదవాడిగానే ఉండడం చాలా బాధాకరమైన్నరు. గమనించిన ప్రభుత్వం పది ఎకరాల లోపు రైతుబంధు ఇస్తే పేద రైతుకు ఆర్థికంగా పంట పొలాలను సాగు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేసిన ప్రభుత్వంపై కొంతమంది దుమ్మెత్తి పోయడం బాధాకరమని అన్నారు. ప్రతిపక్షాలు ఓర్వలేకే ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దుమ్మెత్తి పోస్తున్నారని తెలిపారు.

# కబ్జాకు గురవుతున్న బ్రాహ్మణ కుంట ను కాపాడుకోవాలి

- రెవిన్యూ,ఇరిగేషన్ అధికారులు అవినీతికి పరాకాష్టబె వారిచ్చిన రిపోర్ట్

-కబ్జాదారులకు అండగా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

-చొప్పదండి ప్రజలు అనుకుంటే చెరువు శిఖం భూమిని కాపాడుకోవచ్చు

-ప్రజలకు ఏ ఐ ఎఫ్ బి పిలుపు



చొప్పదండి **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ కుంట చెరువు శిఖం చెరువు హద్దులు నిర్ణయించాలని ఆ తర్వాతనే మున్సిపల్ నుండి నిర్మాణ అనుమతులు ఇవ్వాలని స్థానిక తహసీల్దార్ మరియు మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం ఐ.ఎఫ్.బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ....బ్రాహ్మణ కుంట చెరువు శిఖం భూమిని కాపాడాలని గతంలోనే జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన మున్సిపల్, రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.బ్రాహ్మణ కుంట చెరువు శిఖం భూమి పక్కనే పట్టా భూమి సర్వే నెంబర్:301 ని చూపిస్తూ చెరువు శిఖం భూమి సర్వే నెంబర్ :300 లలో ప్లాట్స్ చేసి విక్రాయిస్తున్నారని ఆరోపించారు. అప్పటి తహసీల్దార్,ఆర్ ఐ కబ్జాదారులతో కుమ్మకు అయి తప్పుడు నివేదికలు ఇచ్చారాని ఆరోపించారు. చెరువు శిఖం భూమి సర్వే నెంబర్ 300 లో పూర్తి విస్తీర్ణం తీసి హద్దులు నిర్ణయించాలని, శిఖం భూమి పక్కనే ఉన్న పట్టభూమి సర్వే నెంబర్ :301 లో పూర్తి విస్తీర్ణం తీయాలని వారు అమ్ముకోగా ఎంత భూమి మిగిలి ఉన్నదో బయట పెట్టాలని డిమాండ్ చేసారు. ప్రస్తుతస్థానికి తహసీల్దార్ రీ సర్వే నిర్వహించి చెరువు శిఖం భూమిని కబ్జాదరులా నుండి కష్పడాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని అన్నారు. భూముల ధరలు పెరగడంతో భూమాపియా కబ్జాదారులు చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేస్తున్నారని విమర్శించారు. కబ్జాదారుల వెనుక ప్రజాప్రతినిధులు ఉండవచ్చు అని ఆరోపించారు.చెరువులో ఉన్న అక్రమ నిర్మాణాల కూల్చివేతలో రాజి పడకుండా కూల్చివేయాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణ కుంట కుంట శిఖం చెరువుకు హద్దులు నిర్ణయించినాకే మున్సిపాలిటీ నుండి నిర్మాణం అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చెరువులు కబ్జాదారులకు కాపలాదారులుగా రెవిన్యూ, ఇగిగేషన్ , మున్సిపాలిటీ అధికారులు ఉంటున్నారని ఆరోపించారు. స్వయంగా జిల్లా కలెక్టరే పూర్తి విస్తీర్ణం తీసి హద్దులు నిర్ణయంచండి అని చెప్పిన ఎందుకు పెడచేవినా పెడుతున్నారని విమర్శించారు.బ్రాహ్మణ కుంట చెరువు కబ్జా గురవుతుందనిఅనేక మందికి తెలిసిన మౌనంగా ఉన్నారని అన్నారు. మా పార్టిగా రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, సామజిక సంఘాలతో మాట్లాడి భవిష్యత్తు కార్యాచరణ కూడా రూపొందిస్తామని తెలిపారు. బ్రాహ్మణ కుంట చెరువుకు హద్దులు నిర్ణయించకుండా మున్సిపల్ కమిషనర్ నిర్మాణ అనుమతులు ఇస్తే కమిషనర్ పై ఆందోళన పోరాటలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి. ప్రశాంత్ కుమార్,కె. బద్రినేత పాల్గొన్నారు.

# వడదెబ్బతో మహిళ మృతి



నందలూరు, **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** వడదెబ్బతో మతిస్థిమితం లేని మహిళ మృతి చెందిన సంఘటన నందలూరులో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి రాజంపేట మండలం మన్నూరు కు చెందిన పొన్నాల వెంకటసుబ్బమ్మ(50) అనే మహిళ మతిస్థిమితం లేక ఆలయాల వద్ద భిక్షాటన చేసుకుంటూ జీవించేది. చెన్నై- కడప జాతీయ రహదారి ప్రక్కగా నందలూరులో మూసివేసిన ఆల్విన్ కర్మాగార సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో వడదెబ్బతో శుక్రవారం రాత్రి మృతి చెందింది. సమాచారం అందుకున్న ఎస్ఐ అబ్దుల్ జహీర్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆమె బంధువులు ఎవరని విచారించి వారు ఎవరు తెలియకపోవడంతో, మృతి చెందిన మహిళ ను పంచాయతీ సిబ్బందితో అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

# ఆర్థిక సాయం చేసిన చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్...!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** నవాబుపేట్ నవాబ్ పేట్ మండల పరిధిలోనిఅక్నాపూర్ గ్రామానికి చెందిన ఊరెంట బంధ్యమ్మకొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఉన్నది అని తెలుసుకొని గతంలో ఎమ్మెల్యే ఎలక్షన్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని చేవెళ్ల నియోజకవర్గం లోని గ్రామప్రజలందరికీ ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని ప్రకారం ఈరోజు నవాబుపేట మండల పరిధిలోని అక్నాపూర్ గ్రామంలో బందమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూఈ ఉదయం మరణించడం జరిగింది.. ఈ విషయం తెలుసుకున్న చేవెళ్ళ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి పామెన భీమ్ భరత్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి.. ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర కాంగ్రెస్ యూత్ జనరల్ సెక్రెటరీ గణపురం ప్రసాద్ కుమార్ ఆర్థికసాయం అందజేయడం జరిగింది.. మరియు మునుముందు ప్రభుత్వం తరపున వారి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణపురం శ్రీనివాస్, నర్సింలు, నాగేష్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధికి సహకరించండి



నార్పల **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్గా బరిలో నిలిచిన బడ ప్రసాద్, బాలికల పాఠశాల కమిటీ చైర్మన్గా బరిలో నిలిచిన దాసరి రాధా స్థానిక టిడిపి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. స్థానిక టిడిపి నాయకులు ఆకుల కుటుంబ సభ్యుల సహకారంతో పాఠశాలల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్లు గా బరిలో నిలిచామని, తమ ఎన్నికకు మద్దతుగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా భారీగా హాజరయ్యారని తెలిపారు. అయితే కొందరు ఉద్దేశపూర్వకంగానే తమ ఎన్నికకు అడ్డంకులు సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము పాఠశాలల్ని అభివృద్ధి చేయాలని సదుద్దేశంతో చైర్మన్లుగా బరిలో నిలిచామని తెలిపారు. తమ ఆశయాల్ని అర్థం చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రుల మద్దతు ఉన్న తమకు అడ్డంకులు కల్పించడం పట్ల దాసరి రాధా, బడ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు.

# సింగిల్ నెంబర్, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు: ఎస్సై ఎం వెంకటేశ్వర్లు



వేటపాలెం, **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** సింగిల్ నెంబర్, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వేటపాలెం ఎస్సై ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం వేటపాలెంలోని సర్వోదయ కాలనీలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నారని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు రైడ్ నిర్వహించి ఏడుగురు వ్యక్తులను పట్టుకోవడం జరిగిందని వారి వద్ద నుండి 2300/- నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. అలాగే సింగిల్ నెంబర్ నిర్వహిస్తున్న జబ్బర్ కాలనీకి చెందిన గుత్తి సాంబశివరావు, రామా నగర్ కు చెందిన కట్టా నాగయ్య, సత్రం సాంబశివరావు అనే ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని, వారి వద్ద నుండి 1970/- నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఏస్ఐ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. రైట్ లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో విధులు




నందలూరు, **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు శరత్ కమల్, డాక్టర్ కార్తీక్, విశ్వనాథ్ ఆధ్వర్యంలో సిబ్బంది కొలకత్తా ఆర్ జి కె ఏ ఆర్ హాస్పిటల్ లో ఒక మహిళ డాక్టర్ ను కిరాతకంగా అత్యాచారం చేసి చంపేయడాన్ని నిరసిస్తూ శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించారు. చెన్నయ్య గారి పల్లె గ్రామానికి చెందిన చిలకమ్మ అనే గర్భిణీకి ప్రసవము చేయగా మగ బిడ్డకు జన్మనిచ్చినది. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటనారాయణ, నాగమణి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# ఏబీవీపీ చొప్పదండి శాఖ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు





చొప్పదండి **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండి నగర శాఖ అధ్వర్యంలో ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల మరియు కళాశాలల్లో రక్షా బంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కర్మినగర్ జిల్లా ఎస్ ఫ్ డి కన్వీనర్ మునిగంటి రాజు నగర కార్యదర్శి భీమనాథిని వరుణ్ కార్యకర్తలు వెంకటేష్,అజయ్, మహేష్ ప్రభాకర్ అభినయ్,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ లో బీఆర్ఎస్ విలీనం అనేది అబద్ధం.. అలాంటి చర్చ లేదు..



**హైదరాబాద్, :** బీజేపీ లో బీఆర్ఎస్ విలీనం అనేది శుద్ధ అబద్ధమని.. అలాంటి చర్చ బీజేపీ లో లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ నేతలు ఏమైనా మాట్లాడుకుంటునరేమో.. దాన్ని బట్టి కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఉండొచ్చని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ మమ అనిపించిందని మండిపడ్డారు. పూర్తి స్థాయి లో రుణమాఫీ ఈ ప్రభుత్వం చేయలేదు.. ప్రజల్ని రైతుల్ని సీఎం మోసం చేశారని అన్నారు. హైడ్రా పేరుతో అడ్డగోలుగా కూల్చివేతలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. అడ్డగోలుగా కూలగొట్టి అధికారం వారికి ఎవరు ఇచ్చారన్నారు. పరిధిలో ఉన్న భూములు ప్రభుత్వ భూములు కాదు.. అవి రైతులవి అన్నారు. అప్పట్లో ఎందుకు నిర్మాణాలకు అనుమతి ఇచ్చారన్నారు. ఇక పై నిర్మాణాలకు అనుమతులు ఇవ్వొద్దన్నారు. - లోపల ప్రాంతాల విలీనం అనేది ఏదో గీతలు గీసినట్టు ఉండకూడదు అన్ని అధ్యయనం చేసి నిర్ణయం తీసుకోవాలన్నారు. బీజేపీ గ్రాఫ్ ఏమీ పడిపోలేదు ఒక్కో సారి ఒక్కోలా ఉంటుందన్నారు. పార్టీ అధ్యక్ష మార్పు పై నాకు ఎలాంటి సమాచారం లేదు పార్టీ చూసుకుంటుందని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడుల విషయం లో గతం లో కేటీఆర్ మాట్లాడినట్టే రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని తెలిపారు. వేల కోట్ల పెట్టుబడులు అనేది తప్పన్నారు. లోకల్ వారిని ప్రోత్సహించాలన్నారు.

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై సీఎం చిట్ చాట్..



**హైదరాబాద్, :** బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయడం తథ్యమని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పుడు తన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు ఖండించినా.. అది ఎప్పటికీ జరుగి తీరుతుందని అన్నారు. విలీనం అయిన వెంటనే కేసీఆర్ కు గవర్నర్ పదవి, కేటీఆర్ కు కేంద్రమంత్రి పదవి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో హరీష్ రావు ప్రతిపక్ష నేత అవుతారని అన్నారు. విలీనం, పదవులు రాగానే.. కవితకు నాలుగు రాజ్యసభ సీట్లతో సమానంగా బెయిల్ వస్తుందని వెల్లడించారు. అదేవిధంగా బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు బీజేపీలో విలీనమయ్యే అవకాశం ఉందని రేవంత్ వ్యాఖ్యానించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫుల్ బిజీ షెడ్యూల్ లో ఉన్నారు. ఈరోజు ఢిల్లీలో ఫాక్స్‌కాన్-యాపిల్ మ్యానుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన పెట్టుబడులే లక్ష్యంగా సాగిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి సొంత దేశంలో వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫాక్స్‌కాన్-యాపిల్ మాన్యుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగంలోని పెద్దలను కూడా కలిసే అవకాశం ఉందని తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ లు సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ చర్చించనున్నారు. వరంగల్‌లో జరిగే రైతు కృతజ్ఞత సభకు రాహుల్ గాంధీని సీఎం ఆహ్వానించనున్నారు. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సోనియాను ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రెండు మూడు రోజుల పాటు సీఎం రేవంత్ ఢిల్లీలోనే ఉండనున్నారు.

## తాహసిల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నందలూరు, **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి స్థానిక తాహసిల్దార్ కార్యాలయాన్ని శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు నిర్మించాలని తెలిపారు. ఫ్రీ ఓల్డ్ భూముల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకొని తగిన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ మోహన్, ఆర్ ఐ సుశీల్, వీఆర్వోలు, వీఆర్ఏలు సిబ్బంది పాల్గొన్నారు.

## రూరల్ సిఐ నిమ్మగడ్డకు అభినందనలు
## తెలిపిన పట్టబద్ధుల సంఘం




వేటపాలెం, **ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభకు సేవా ప్రశంసా పత్రాన్ని అందుకున్న చీరాల రూరల్ సిఐ నిమ్మగడ్డ సత్యనారాయణను శనివారం పట్టభద్రుల సంఘ సభ్యులు ఆయన కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐను దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం సంఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ సత్యనారాయణ ఎక్కడ పదవి నిర్వహించిన నిబద్ధతతో, అంకిత భావంతో పనిచేయుటయే కాకుండా, అనేక అవార్డులు పొందడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పట్టభద్రుల సంఘ ప్రధాన కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్, సభ్యులు దోగుపర్తి గుణశేఖర్, పెద్దలు వుటుకూరి శ్రీమన్నారాయణ, కృష్ణ మోహన్, వినీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పులుమామిడి గ్రామంలో ఘనంగా పీర్ల పండగ..!!

### -నాలె హాజర్ పీర్ల పండుగ ఘనంగా జరిపిన.!!

### -మహమ్మద్ ఫిరోజ్ ఖాన్..!!



వికారాబాద్ జిల్లా 17 నవాబు పేట్,**ఆగస్టు 17 జనం రిపోర్టర్ :** నవాబ్ పేట మండల పరిధిలోని పులు మామిడి గ్రామంలో యువతి యువకులు సోదరులు అందరూ యువతి యువకులు పీర్ల పండుగను దృష్టిలో పెట్టుకొని డప్పుల దరువులతో ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ పీర్లను ఘనంగా నిర్వహించిన శుభ సందర్భంగా మహిళలందరూ ఆడుతూ ఆనందోత్సవాలు మునిగిపోయారు ఈ పీర్ల పండుగను దృష్టిలో ఉంచుకొని యువకులు ఫిరోజా?న్,ఇబ్రహీం ఖాన్, మేరాజ్, ఇమ్రాన్ ఖాన్, అమీర్ ఖాన్, రషీర్ ఖాన్, అప్రోజ్ ఖాన్, నవాబుపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధికారి ప్రతినిధి మర్పల్లి యాదగిరి, మాజీ వార్డ్ మెంబర్ అంతి రెడ్డి గారి బుచ్చిరెడ్డి, వీరి ఆధ్వర్యంలో గత ఐదు రోజుల నుండి పొద్దున సాయంత్రం పేర్లను గ్రామంలోని ఊరు నాలుమూలలు తిప్పుకుంటూ యువకులు ఆనందోత్సవాలు పీర్ల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వీట్ల దుకాణాలు. యువకులు ఆటలాడే పాటలు పాడే దుకాణలు నిర్వహించారు.

# కార్ ఆసుపత్రిలో విధ్వంసం

### అర్ధరాత్రి వేళ లోపలికి చొరబడి రెచ్చిపోయిన దుండగులు
### కర్రలు, ఇటుకలు, ఇనుప రాడ్లతో దాడి
### సీసీటీవీ కెమెరాలు, వైద్య పరికరాలు ధ్వంసం
### పోలీసుల్ని వెంటాడి వారిపైకి రాళ్లు రువ్విన వైనం
### హత్య కేసు ఆధారాల మాయానికి ప్రయత్నం
### ఇప్పటిదాకా 12 మందిని అరెస్టు చేసిన పోలీసులు




కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య వ్యవహారం మరో మలుపు తిరిగింది. యువ వైద్యురాలు శవమై కనిపించిన ప్రభుత్వ ఆర్.జి.కార్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్‌లో దుండగులు వీరంగం సృష్టించారు. బుధవారం అర్ధరాత్రి తర్వాత ఆసుపత్రి ప్రాంగణంలోకి చొరబడ్డారు. అడ్డొచ్చిన నర్సులను నెట్టేశారు. కర్రలు, ఇటుకలు, ఇనుప రాడ్లతో వార్డుల్లో విధ్వంసానికి దిగారు. ఎమర్జెన్సీ, ఔట్ పేషెంట్స్ వార్డులు, నర్సింగ్ స్టేషన్, మెడిసిన్ స్టోర్‌లో పరికరాలు, ఔషధాలను చిందరవందర చేశారు. హత్య కేసు ఆధారాలు చెరిపేసేందుకు ప్రయత్నించారు. సీసీటీవీ కెమెరాలను పగులగొట్టారు. జూనియర్ డాక్టర్లు నిరసన వ్యక్తం చేస్తున్న వేదికను సైతం ధ్వంసం చేశారు. ఆ సమయంలో అక్కడ పోలీసులు పరిమిత సంఖ్యలోనే ఉండడంతో విధ్వంసాన్ని అడ్డుకోలేకపోయారు. పై అధికారులకు సమాచారం చేరవేయడంతో అదనపు బలగాలు రంగంలోకి దిగాయి. పోలీసుల రాకను గమనించిన దుండగులు రాళ్లు విసిరారు. దాంతో పోలీసులు బాష్పవాయువు ప్రయోగించడంతో అక్కడి నుంచి పరారయ్యారు. 40 మందికిపైగా దుండగులు నిరసనకారుల రూపంలో ఆసుపత్రిలోకి ప్రవేశించారని పోలీసు అధికారులు చెప్పారు. రాళ్ల దాడిలో పోలీసు వాహనంతోపాటు మరో రెండు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయని తెలిపారు. కొందరు పోలీసులు గాయపడ్డారని వెల్లడించారు. ఇప్పటిదాకా 12 మంది దుండగులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

### రోగుల హాహాకారాలు

ఆసుపత్రి వార్డుల్లో దుండగులు వీరవిహారం చేస్తుండడంతో రోగులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. బయటకు పరుగులు తీశారు. చికిత్స పొందకుండానే కొందరు సొంత ఊళ్లకు వెళ్లిపోయారు. విలువైన వైద్య పరికరాలు, ఔషధాలను దండుగులు ఎత్తుకుపోయినట్లు తెలిసింది. విధ్వంసం జరుగుతున్న సమయంలో ఆసుపత్రిలో విధుల్లో ఉన్న పోలీసులు చేతులెత్తేశారు. ప్రాణభయంతో పరుగులు తీశారు. నర్సులకు కేటాయించిన వార్డుల్లో ఆశ్రయం పొందారు. తమను దాచిపెట్టండి అంటూ ఇద్దరు పోలీసులు వేడుకున్నారని ఓ నర్సు చెప్పారు.

### నిరసన వ్యక్తం చేసిన డాక్టర్లు, నర్సులు

ప్రభుత్వ ఆసుపత్రిలో దుండగుల వీరంగం పట్ల డాక్టర్లు, నర్సులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం ఆసుపత్రి ప్రాంగణంలో బైఠాయించారు. తమకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. తమపై దాడులను సహించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. పోలీసుల సమక్షంలోనే దుండగులు రెచ్చిపోయారని, తమపై చెయ్యి చేసుకున్నారని ఆరోపించారు. తమ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసి, ఉద్యమాన్ని విరమించుకొనేలా చేయాలన్నదే వారి ప్రయత్నమని చెప్పారు. ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.

### దుమ్మెత్తిపోసుకున్న మమత, బీజేపీ

ఆస్పత్రి విధ్వంసంపై మమత, బెంగాల్ బీజేపీ నేతలు పరస్పరం దుమ్మెత్తిపోసుకున్నారు. సీపీఎం, బీజేపీ కార్యకర్తలే విధ్వంసానికి పాల్పడ్డారని మమత ఆరోపించగా, అది ఆమె పంపిన తృణమూల్ గూండాల పనేనని బీజేపీ తిప్పికొట్టింది. ఆమె రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. ఆస్పత్రి విధ్వంస ఘటన పౌర సమాజానికి సిగ్గుచేటని బెంగాల్ గవర్నర్ సి.వి.ఆనంద బోసు అన్నారు. దాన్ని తీవ్రంగా ఖండించారు.

### వైద్యుల దేశవ్యాప్త సమ్మె

వైద్యురాలి హత్యకు నిరసనగా శనివారం వైద్యుల దేశవ్యాప్త సమ్మెకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. అత్యవసర సేవలకు మినహాయింపు ఉంటుందని తెలిపింది. మరోవైపు దీనిపై నిరసనలు కొనసాగించాలని ఫోర్డా నిర్ణయించింది. తమ డిమాండ్లను పరిష్కారంపై కేంద్ర మంత్రి నుంచి జేపీ నడ్డా లిఖితపూర్వక హామీ ఇవ్వనందున ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది.

### సీబీఐ దర్యాప్తు వేగవంతం

వైద్యురాలి కేసులో సీబీఐ అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. గురువారం బాధితురాలి తల్లిదండ్రులతో మాట్లాడి హత్యపై వివరాలు సేకరించారు. ఆమె స్నేహితుల గురించి ఆరా తీశారు. కార్ ఆసుపత్రి వైద్యులతోనూ మాట్లాడారు. మాజీ మెడికల్ సూపరింటెండెంట్, వైస్ ప్రిన్సిపాల్, ప్రిన్సిపాల్, ఛెస్ట్ డిపార్టుమెంట్ చీఫ్‌ను విచారించారు.

# మళ్లీ తెరపైకి పౌరస్మృతి




వరసగా మూడోసారి గద్దెనెక్కిన తర్వాత ఎర్రకోట బురుజులపై నుంచి చేసిన తొలి ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలకమైన అంశాలు ప్రస్తావించారు. అందులో ప్రధానమైనది ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ). ఇప్పుడున్న 'మతతత్వ పౌరస్మృతి' స్థానంలో 'సెక్యులర్ పౌరస్మృతి' రావా ల్సిన అవసరం ఉందన్నది మోదీ నిశ్చితాభిప్రాయం. నిజానికి ఇదేమీ కొత్త కాదు. ఇంతక్రితం సైతం పలు సందర్భాల్లో యూసీసీ గురించి ఆయన మాట్లాడారు. నిరుడు జూన్‌లో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన బీజేపీ కార్యకర్తల సదస్సులో దీనిపై ఆయన గొంతెత్తారు. ఆ మాటకొస్తే పూర్వపు జనసంఘ్ నుంచీ బీజేపీ దీన్ని తరచూ చెబుతోంది. కనుక ఇందులో కొత్త ఏమున్నదని అనిపించవచ్చు. అయితే గతంలో ప్రస్తావించటానికీ, ఇప్పుడు మాట్లాడటానికీ మధ్య మౌలికంగా వ్యత్యాస ముంది. గత పదేళ్ల నుంచి ఆయన ఎన్డీయే ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్నా బీజేపీకి సొంతంగానే పాలించగల సత్తా ఉండేది. ఇప్పుడు కూటమి పక్షాలపై ఆధారపడక తప్పనిస్థితి వచ్చింది. ప్రధాని తాజా ప్రసంగంలో ఇంకా అవినీతి, మహిళల భద్రత, ఒకే దేశం-ఒకేసారి ఎన్నికలు వంటివి కూడా చోటుచేసుకున్నాయి. నిజానికి ఎర్రకోట బురుజు ప్రసంగం లాంఛనమైన అర్థంలో విధాన ప్రకట నేమీ కాదు. కానీ రాగల అయిదేళ్ల కాలంలో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం చేయదల్చుకున్నదేమి టన్న విషయంలో ఆయన స్పష్టతతో ఉన్నారని అర్థం చేసుకోవచ్చు. మనం పూర్తి స్థాయి సెక్యులర్ దేశంగా మనుగడ సాగించాలని తొలి ప్రధాని నెహ్రూ మొదలు కొని స్వాతంత్ర్యోద్యమ నాయకులందరూ భావించారు. యూసీసీ గురించి రాజ్యాంగ నిర్ణాయక సభలో లోతైన చర్చే జరిగింది. రాజ్యాంగసభ అధ్యక్షుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సైతం యూసీసీ ఉండితీరాలని కోరుకున్నారు. సభ్యుల్లో కొందరు వ్యతిరేకిస్తే... అనుకూలంగా మాట్లాడినవారిలో సైతం కొందరు ఇది అనువైన సమయం కాదన్నారు. ఎందుకంటే అప్పుడున్న పరిస్థితులు భిన్నమైనవి. దేశ విభజన సమయంలో ఇరుపక్కలా మతోన్మాదులు చెలరేగిపోయారు. నెత్తురుటేర్లు పారించారు. పరస్పర అవిశ్వాసం, అపనమ్మకం ప్రబలటంతో ఇళ్లూ, వాకిళ్లూ, ఆస్తులూ అన్నీ వదిలి లక్షల కుటుంబాలు ఇటునుంచి అటు... అటునుంచి ఇటూ వలసబాట పట్టారు. అదే సమయంలో పాకి స్తాన్ ఆవిర్భావానికి కారకుడైన మహమ్మద్ అలీ జిన్నా మరింత రెచ్చగొట్టే ప్రకటన చేశారు. భారత్‌లో ముస్లింలకు మనుగడ ఉండబోదని, వారిని అన్ని విధాలా అణిచేస్తారని దాని సారాంశం. అలాంటి సమయంలో యూసీసీని తీసుకొస్తే అనవసర అపోహలు బయల్దేరి పరిస్థితి మరింత జటిలమవుతుందని అందరూ అనుకున్నారు. అందువల్లే హక్కుల్లో భాగం కావాల్సిన యూసీసీ కాస్తా 44వ అధికరణ కింద ఆదేశిక సూత్రాల్లో చేరింది. ఆ సూత్రాలన్నీ ప్రభుత్వాలు నెరవేర్చాల్సిన అంశాలు. అయినా ఇతర అధికరణాల అమలు కోసం వెళ్లినట్టుగా కోర్టుకు పోయి వాటి అమలుకు ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరటం సాధ్యం కాదు. అందువల్లే సుప్రీంకోర్టు వివిధ తీర్పుల్లో యూసీసీని తీసుకురావలసిన అవసరాన్ని పాలకులకు గుర్తుచేసి ఊరుకుంది. చిత్రమేమంటే పర స్పర పూరకాలు కావలసిన హక్కులూ, ఆదేశిక సూత్రాలూ కొన్ని సందర్భాల్లో విభేదించుకుంటాయి. ఉదాహరణకు 25 నుంచి 28వ అధికరణ వరకూ పౌరులకుండే మత స్వేచ్ఛ గురించి మాట్లాడ తాయి. ఆదేశిక సూత్రాల్లో ఒకటైన యూసీసీపై చట్టం తెస్తే సహజంగానే అది మత స్వేచ్ఛను హరించినట్టవుతుంది. కనుక ఈ రెండింటి మధ్యా సమన్వయం సాధించాలి. గతంలో చాలా సందర్భాల్లో ఇలా చేయకతప్పలేదు. 'రాజ్యాంగ మౌలిక స్వరూపం' ప్రభావితం కాని రీతిలో ఆ పని చేయాలి. ఆ సంగతలా ఉంచి యూసీసీ తీసుకురాదల్చుకుంటే ఇస్లామ్‌ను అనుసరించేవారికి మాత్రమే కాదు... హిందూ, క్రైస్తవ, పార్సీ మతస్థులపైనా ప్రభావం పడుతుంది. కొంత హెచ్చుతగ్గులు ఉండొచ్చుగానీ దాదాపు అన్ని మతాలూ స్త్రీల విషయంలో వివక్షాపూరితంగానే ఉన్నాయి. ముఖ్యంగా వ్యక్తిగత (పర్సనల్) చట్టాలకొచ్చేసరికి ఇది బాహాటంగా కనబడుతుంది. వీటి మూలాలు వందలు, వేల ఏళ్ల నుంచి పరంపరగా వస్తూవున్న సంప్రదాయాల్లో ఉండటం, మారు తున్న కాలానికి అనుగుణంగా సవరించుకోవటానికి సిద్ధపడకపోవటం సమస్య. వివాహం, విడా కులు, పునర్వివాహం, వారసత్వం, ఆస్తి హక్కు, బహుభార్యాత్వం వంటి అంశాల్లో స్త్రీలకు వివక్ష ఎదురవుతోంది. అయితే రాజ్యాంగం హామీ ఇచ్చిన లింగసమానత్వం లేని పక్షంలో అలాంటి చట్టా లను సుప్రీంకోర్టు కొట్టివేసిన సందర్భాలున్నాయి. పార్శీల్లో అన్య మతస్థుణ్ణి పెళ్లాడిన మహిళలకు వారసత్వ ఆస్తిలో భాగం ఇవ్వరు. పార్శీ పురుషుడికి అది వర్తించదు. అన్ని అంశాలనూ సవివరంగా చర్చించేందుకూ... అన్ని మతాచారాల వివక్షను తొలగించటానికీ సిద్ధపడుతున్నారన్న అభిప్రాయం కలిగిస్తే యూసీసీ రూపకల్పన సమస్యేమీ కాదు. దానికి ముందు మైనారిటీల విశ్వాసం పొందాలి. కోల్‌కతాలో ఇటీవల మహిళా జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య నేపథ్యంలో మహిళల భద్రత అంశాన్ని మోదీ ప్రస్తావించారు. ఇక భారత్‌లో అవినీతి పెచ్చుమీరిందని గణాంకాలు వెల్లడి స్తున్న నేపథ్యంలో కఠినంగా ఉంటామన్న సంకేతాలిచ్చారు. కానీ అలాంటి ఆరోపణలున్న నేతలు బీజేపీలోనో, దాని మిత్రపక్షంగానో ఉన్నప్పుడూ... వారిపై కేసుల దర్యాప్తు మందగిస్తున్నప్పుడూ దీన్ని జనం ఎంతవరకూ విశ్వసించగలరన్నది ఆలోచించుకోవాలి. మొత్తానికి యూసీసీ అంశాన్ని ప్రధాని మరోసారి తెరపైకి తెచ్చారు. ఈ విషయంలో దేశవ్యాప్తంగా ఎటువంటి స్పందన వస్తుందో, ఎన్డీయే కూటమిలోని ఇతర పక్షాల వైఖరి ఏ విధంగా ఉంటుందో ముమ్ముందు తెలుస్తుంది.

# నాలుగు దశాబ్దాలైనా అదే కథ!



గత నెల 27న జరిగిన నీతి ఆయోగ్ జనరల్ కౌన్సిల్ సమావేశానికి కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఢిల్లీ, పంజాబ్, బిహార్, హిమాచల్‌ప్రదేశ్, జార?ండ్, పుదుచ్చేరి రాష్ట్రాల ముఖ్యమంత్రులు గైర్హాజరయ్యారు. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హాజరయినా తన ఉపన్యాసం పూర్తికాక ముందే మైక్ కట్ చేశారని వాకౌట్ చేశారు. సరిగ్గా నలభై సంవత్సరాల క్రితం ఇటువంటి సంఘటన జరిగిన సందర్భం ఒకటి గుర్తుకొస్తున్నది. జమ్మూ కాశ్మీర్‌లో ఫరూక్ అబ్దుల్లా నాయకత్వాన గల మంత్రివర్గాన్ని రద్దు చేసి, ఆయన బావ జి.ఎం. షాను ముఖ్యమంత్రిని చేసింది అప్పటి ఇందిరాగాంధీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం. దానిపై నలుగురు కాంగ్రెసేతర ముఖ్యమంత్రులు చరణ్‌సింగ్, చంద్రశేఖర్, జూ పట్నాయక్, వాజ్‌పేయి వంటి 19 మంది ప్రతిపక్ష నేతలు ఎన్‌టిఆర్ అధ్యక్షతన ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో జూలై 10న సమావేశమై ఈ దుందుడుకు చర్యను ఖండిస్తూ తీర్మానించి, ఈ దుశ్చర్యను సరిదిద్దవలసిందిగా రాష్ట్రపతి జ్ఞాని జైల్‌సింగ్‌ను కలిసి వివరించాలని నిర్ణయించారు. ఆ తరువాత 12వ తేదీన జాతీయ అభివృద్ధి మండలి సమావేశం జరిగింది. దానికి ముఖ్యమంత్రుల ఉపన్యాసాన్ని ముందుగానే తయారుచేసి, దానిని ముద్రించి అచ్చుప్రతులను కూడా కేంద్ర ప్రభుత్వానికి, ప్రణాళికా సంఘానికి అందజేయాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రణాళికా శాఖ, ఆర్థిక శాఖ అధికారులతోనూ చర్చించి, ఎన్‌టిఆర్ ఉపన్యాసాన్ని రూపొందించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఇందిరాగాంధీ ముందుగా అధ్యక్షోపన్యాసం చేశాక, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా ఉన్న శంకరరావు చవాన్ మాట్లాడారు. అకారాది క్రమంలో తొలుత మాట్లాడిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ ముందుగా రూపొందించిన ఉపన్యాసాన్ని పక్కన పడేసి, జేబులో నుంచి చిన్న కాగితాన్ని తీసి రాజకీయ ఉపన్యాసం మొదలుపెట్టారు. "జమ్మూ కాశ్మీర్‌లో ఫరూక్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని కేంద్రం కుట్ర చేసి పడగొట్టి, జి.ఎం. షాకు పట్టం గట్టడాన్ని తీవ్రంగా ఖండించి, ఈ దుందుడుకు దూకుడులో లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితులైన జగ్‌మోహన్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. తరువాత సర్కారియా కమిషన్ సిఫార్సుల ప్రకారం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలను పునర్నిర్వచించాలని రాజకీయ ఉపన్యాసం చేశారు. ఇటువంటి రాజకీయ ఉపన్యాసాలకు, చర్చలకు ఇది వేదిక కాదని, చర్చలను తప్పుతోవకు మళ్లించవద్దని, ప్రధాని పదే పదే హెచ్చరించినా, తన ధోరణిలోనే ఉపన్యాసాన్ని కొనసాగించి, కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా వాకౌట్ చేశారు. ఎన్‌టిఆర్ ఉపన్యాసాన్ని అడ్డుకోరాదని ప్రధానితో వాదించిన ముగ్గురు ముఖ్యమంత్రులు- జ్యోతిబసు, రామకృష్ణ హెగ్డే, నృపేన్ చక్రవర్తి- కూడా ఎన్‌టిఆర్‌తో పాటే వాకౌట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ అధికారులు కూడా సమావేశం నుంచి ముఖ్యమంత్రితో బయటకు రావడానికి లేస్తే, వారిని కూర్చోమని ఎన్‌టిఆర్ సైగ చేశారు. తరువాత సమావేశం ప్రతిపక్ష ముఖ్యమంత్రుల బాధ్యతారహిత ప్రవర్తనను ఖండిస్తూ తీర్మానం చేసింది. సమావేశంలో ప్రధాని, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు గుసగుసలాడుకొని వాకౌట్ చేసిన ముఖ్యమంత్రులకు సహాయకులుగా వచ్చిన ఆయా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కూడా సమావేశం నుంచి బయటకు వెళ్లాలని ప్రకటించారు. రాజకీయ ఉపన్యాసం సంఘటనతో ఇందిరాగాంధీ అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. అసలే అంతంత మాత్రంగా ఉన్న కేంద్ర-రాష్ట్ర సంబంధాలు మరింత సంక్లిష్టమయ్యాయి. కొద్ది రోజులకే ఎన్‌టిఆర్ గుండె శస్త్రచికిత్సకు అమెరికా వెళ్లడం, ఆయన అక్కడుండగానే ఇక్కడ ఆగస్టు సంక్షోభం ఏర్పడడం, స్వాతంత్ర్య దినోత్సవం నాటికి హైదరాబాద్‌కు చేరుకున్న ఎన్‌టిఆర్‌కు ఇటువంటి పరిస్థితి ఎదురవడం- ఈ పరిణామాలన్నీ చూశాం. చివరిగా చెప్పవచ్చేదేమంటే నలభై ఏళ్లుగా అదే కథ నడుస్తున్నది.

## రైతు రుణమాఫీపై.. సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్



**హైదరాబాద్, :** సీఎం రేవంత్ రెడ్డి మాటలు చూస్తే ఆయన చిరాకులో ఉన్నట్టు అర్థమవుతోందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సీఎం చెప్పేవరకు భాక్రానంగల్ ప్రాజెక్టు తెలంగాణలో ఉందని తమకు తెలియదని సెటైర్లు వేశారు. కొడంగల్‌లో అయినా, వేరే ఏ ఊర్లోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగిందని చెబితే తాను రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. దీనిపై మీడియా చర్చకు రావాలన్నారు. "మీరూ (సీఎం రేవంత్) చేసిన రుణమాఫీ నిజమైతే.. నీ నియోజకవర్గానికే మీడియాతో కలిసి వెళ్దాం. ఒక్క రైతు వేదికలో వంద శాతం రుణమాఫీ జరిగిందని ఒక్క రైతు చెప్పిన నేను రాజకీయాలను వదిలేస్తా. సీఎంకు దమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలని ఛాలెంజ్ చేస్తున్నా. సెక్యూరిటీ లేకుండా ప్రజల్లోకి వెళితే రేవంత్ రెడ్డిని ప్రజలు ఫుట్బాల్ ఆడుతారు. సగం కూడా రుణమాఫీ చేయకుండా మొత్తం సంపూర్ణంగా రుణమాఫీ చేశామని చెబితే అది సంపూర్ణంగా దిగజారటమే. రుణమాఫీ పచ్చి మోసం, పచ్చి దగా. రైతులను మోసం చేసినందుకు సీఎం పై చీటింగ్ కేసు పెట్టాలె. రేవంత్ రెడ్డి పిచ్చి, పిచ్చి మాటలు మానేయాలి. నువ్వు రైతుల దగ్గరకు పోతే వాళ్లు నీతో చెడుగుడు ఆడుతారు. ఇంత దిగజారుడు ముఖ్యమంత్రి, దివాళా తీసిన ముఖ్యమంత్రిని ఎక్కడ చూడలేదు" అని కేటీఆర్ అన్నారు. రుణమాఫీని ఏకకాలంలో చేస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు. ఈ వ్యవహారంలో రైతులను మోసం చేసినందుకు రేవంత్‌పై చీటింగ్ కేసు పెట్టాలన్నారు. సీఎం మాటలు చూస్తే మానసిక పరిస్థితి మీద అనుమానం కలుగుతోందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమైనా కుటుంబ సభ్యులు ఆయన్ను సరిగ్గా చూసుకోవాలని కోరారు. రాష్ట్రంలో నేరాలు, ఘోరాలు జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి మాటి మాటికి ఢిల్లీ వెళ్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఇప్పటి వరకు 19 సార్లు సీఎం ఢిల్లీ వెళ్లారని, తనకు తెలిసి ఇదో రికార్డ్ అని అన్నారు. కేసీఆర్ తన పదేళ్ల పాలనలో ఇన్నిసార్లు ఢిల్లీ పోయినట్టు లేదన్నారు. పాపం సీఎం రేవంత్ ఇంకెన్నిసార్లు వెళ్లాలో అని కేటీఆర్ సెటైర్ వేశారు. ప్రభుత్వ టీచర్లను పట్టుకుని సీఎం స్థాయి వ్యక్తి ఇంటర్, డిగ్రీ ఫెయిల్ అయిన వాళ్లు అని మాట్లాడటం సరికాదని మండిపడ్డారు.

## రాజ్యాంగ పదవిలో ఉండీ ఆర్థిక వ్యవస్థ నాశనానికి ప్రయత్నం..

### రాహుల్ గాంధీని ఉద్దేశించేనా..



**న్యూఢిల్లీ,:**భారత ఆర్థిక వ్యవస్థను నాశనం చేసేందుకు "రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి" ప్రయత్నిస్తున్నారని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. యూఎస్ షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికపై రాహుల్ గాంధీ చేస్తున్న వ్యాఖ్యల గురించే ఆయన ఈ వ్యాఖ్యలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సెబీ చీఫ్ మాధబి పూరి బుచ్‌ని లక్ష్యంగా చేసుకుని ఇటీవల హిండెన్‌బర్గ్ ఓ రిపోర్టుని విడుదల చేసింది. ఆమెకు అదానీ గ్రూపులో షేర్స్ ఉన్నాయని ఆరోపించింది.అయితే, ఈ ఆరోపణల్ని సదరు కంపెనీ తిప్పికొట్టింది. బీజేపీ నేతలు కూడా ఈ రిపోర్టును కొట్టిపారేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చేందుకు కొందరు విదేశీ శక్తులతో చేతులు కలిపి పనిచేస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపించారు. శుక్రవారం నేషనల్ లా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌యు)లో న్యాయ విద్యార్థులను ఉద్దేశించి ధన్‌ఖర్ మాట్లాడుతూ, భారతదేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడానికి ఒక కథనాన్ని తీసుకువచ్చారని దీని గురించి తాను చాలా ఆందోళన చెందుతున్నానని అన్నారు. "గత వారంలో రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి బాగా ప్రచారం పొందిన మీడియాలో ప్రకటించినప్పుడు నేను చాలా ఆందోళన చెందాను. మన ఆర్థిక వ్యవస్థ నాశనం చేసే కథనానికి మద్దతు ఇస్తూ, సుప్రీంకోర్టు సుమోటోగా విచారించాలని అభ్యర్థించిన సమయంలో నేను చాలా ఆందోళన చెందాను" అని ధన్‌ఖర్ అన్నారు. దేశ శ్రేయస్సు కంటే పక్షపాతం మరియు స్వప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చే శక్తులను తుదముట్టించాలని ఆయన యువతను కోరారు. మన దేశం కంటే పక్షపాత్రం, స్వప్రయోజనాలు ఎక్కువగా భావించే శక్తుల్ని తిప్పికొట్టాలని సూచించారు. గతంలో హిండెన్ బర్గ్ నివేదికను ప్రస్తావిస్తూ ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని రాహుల్ గాంధీ కోరాడు. రాహుల్ గాంధీ పేరుని తీయకుండా ధన్‌ఖర్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు కనిపిస్తోంది.

## ఏపీ సీఎంతో టాటా గ్రూప్ చైర్మన్ భేటీ..

## పెట్టుబడులపై కీలక నిర్ణయం..




**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యారు టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్.. పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం.. దేశంలో పేరున్న పారిశ్రామిక వేత్తలు, ఆయా రంగాల నిపుణులతో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు కానుంది.. సీఎం చంద్రబాబు చైర్మన్‌గా, టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ కో-చైర్మన్‌గా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నారు.. పారిశ్రామికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఈ టాస్క్ ఫోర్స్ పనిచేయనుంది.. ఇక, అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు నిర్ణయం. ఈ సంస్థ ఏర్పాటులో భాగస్వామికానుంది టాటా గ్రూప్. రాష్ట్రంలో పెట్టుబడుల అంశంపై టాటా గ్రూప్ చైర్మన్‌తో చర్చలు జరిపారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, స్వర్ణాంధ్రప్రదేశ్- విజన్ 2047 రూపకల్పన అంశాలపై సమావేశంలో చర్చకు వచ్చాయి.. 2047 నాటికి ఏపీని నంబర్ వన్ ప్లేస్‌లో నిలపడమే లక్ష్యంగా చర్చించినట్టుగా తెలుస్తోంది.. ఇక, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మేధావులు, పరిశ్రమల ప్రముఖులు సభ్యులుగా స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ఏ 2047 ఆర్థికాభివృద్ధి కోసం టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం అన్నారు.. చంద్రశేఖరన్ ఈ టాస్క్‌ఫోర్స్‌కు కో-ఛైర్‌గా ఉంటారని ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను అన్నారు.. ఎయిర్ ఇండియా, విస్తారాతో ఎయిర్ కనెక్టివిటీని మెరుగుపరచే అంశంపై చంద్రశేఖరన్ తో చర్చించాం. వివిధ రంగాలలో అనేక ఇతర కంపెనీల భాగస్వామ్యం కల్పించే అంశం పైనా చర్చించామని వెల్లడించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

## జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల




**న్యూఢిల్లీ,:**జమ్మూకాశ్మీర్ కి సంబంధించి తొలిసారి ఎన్నికలు జరుగనున్నాయి. తాజాగా ఎన్నికలకు సంబంధించి చీఫ్ ఎన్నికల కమిషనర్ షెడ్యూల్ ని విడుదల చేశారు. హర్యానా, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాల్లో సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ముఖ్యంగా ఆర్టికల్ 370 రద్దు తరువాత జమ్మూ కాశ్మీర్ లో తొలిసారిగా ఎన్నికలు జరుగుతున్నాయి. మూడు దశల్లో జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 01న జమ్మూ కాశ్మీర్ లో ఎన్నికలు జరుగనున్నాయి. హర్యానాలో అక్టోబర్ 01న ఎన్నికలు జరుగనున్నాయి. హర్యానాలో 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అక్టోబర్ 04న జమ్మూ కాశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు విడుదల చేయనున్నారు. ఒకే విడుతలో హర్యానాలో ఎన్నికలు నిర్వహించడం గమనార్హం. కానీ జమ్మూ కాశ్మీర్ లో మాత్రం మూడు విడుతల్లో ఎన్నికలు జరుగనున్నాయి.

# సర్వతోముఖాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం



ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు పూర్తయింది. సమిష్టి పోరాటంతో వైసీపీ విధ్వంస పాలనకు చరమగీతం పాడిన కూటమి ప్రభుత్వం, ప్రజలు ఆశించినట్టుగా స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేస్తున్నది. సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ జవాబుదారీతనంతో కూడిన పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తున్నది. అధికారం చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ల్యాండ్ టైటిల్ చట్టం రద్దు, పేదలకు పింఛను పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన నిర్వహణ లాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రతీరోజు అధికారులతో సమీక్షలు జరుపుతూ, శ్వేతపత్రాలు విడుదల చేసి ప్రజలకు వాస్తవాలు వివరిస్తున్నారు. మద్యం, మట్టి, మైనింగ్, ఇసుక ఇలా ప్రకృతి సంపదనంతా దోచేసుకున్న వైసీపీ నేతల అక్రమాలను సాక్ష్యాధారాలతో వెలుగులోకి తీసుకొస్తున్నారు. గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడానికి నిత్యం కృషి చేస్తున్నారు. సంపద సృష్టి, ఉపాధి కల్పనకు దోహదపడేలా పారిశ్రామికవేత్తలకు భరోసా కల్పిస్తున్నారు. తద్వారా నైపుణ్య యువతకు రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కూడా సహకారం అందిస్తుండడంతో త్వరితగతిన రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లడానికి అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పోయినా ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్లు ఒకటో తేదీనే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఇచ్చే ఏర్పాట్లు చేయడంలో సఫలీకృతం అయ్యారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు పడే ఏర్పాట్లు చేశారు. అన్న క్యాంటీన్లు తిరిగి




తెరుచుకునేలా ఆదేశాలు జారీ చేశారు. పేదలకు ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు అందించడంతో పాటు, ఉపాధి హామీ పథకం కింద మరో రూ.30 వేలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. రూ.1,29,972 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టి, బడ్జెట్‌లో నీటిపారుదలకు, సంక్షేమానికి పెద్దపీట వేశారు. జలవనరుల శాఖకు రూ.13,308 కోట్లు, సంక్షేమానికి రూ.15,140 కోట్లు కేటాయించి తమ ప్రభుత్వ లక్ష్యాన్ని చెప్పకనే చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమై పదేళ్లుగా అపరిష్కృతంగా ఉండిపోయిన విభజన సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలోని నాయకులు, అధికారులు కుమ్మక్కై రాష్ట్రాన్ని ఎలా దోచుకున్నారో, ప్రజలపై ఎంత ఆర్థిక భారాన్ని మోపారో గణాంకాలతో సహా శ్వేతపత్రాల రూపంలో ప్రజలు ముందు పెట్టింది కూటమి ప్రభుత్వం. వాటి ప్రకారం జగన్ పాలనలో అప్పులు, చెల్లింపుల భారం రూ.9,74,556 కోట్లు. వివిధ విభాగాలకు పెండింగ్ బకాయిలు రూ.1,35,224 కోట్లు. ఒక్క విశాఖలోనే 121 ఎకరాల విలువైన ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి తెచ్చింది రూ.1,914 కోట్లు. ఇలా వివిధ రకాలుగా జగన్ పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం మొత్తం విలువ రూ.12,93,261 కోట్లు. విద్యుత్ రంగానికి జరిగిన నష్టం రూ.1.9 లక్షల కోట్లు. ఇదే సమయంలో గత ప్రభుత్వం వివిధ శాఖలకు చెందిన కోట్లాది రూపాయలను దారి మళ్లించిన వివరాలు కూడా బయటపెట్టారు. వాటి ప్రకారం కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం స్థానిక సంస్థలకు కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధుల్లోంచి రూ.5,500 కోట్లు వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించింది. వాటిలో పంచాయితీలకు సంబంధించినవే రూ.3,198 కోట్లు. మిగతా రూ.2,302 కోట్లు జిల్లా, మండల పరిషత్తులకు ఇచ్చినవి. పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గత ఐదేళ్లలో వివిధ పథకాల కింద రాష్ట్రానికి కేటాయించిన నిధుల్లో రూ.1,355 కోట్లు దారి మళ్లించారు. గ్రామాల్లో ప్రతీ ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్లు అమర్చేందుకు ఉద్దేశించిన జల్ జీవన్ మిషన్ పథకానికి నాబార్డు నుంచి రుణంగా తీసుకున్న రూ.700 కోట్లను జగన్ ప్రభుత్వం మళ్లించింది. 2023-24లో తీసుకున్న ఈ రుణానికి రాష్ట్ర వాటా సమకూర్చకుండా పక్కదారి పట్టించింది. లక్షకు పైగా జనాభా గల పట్టణాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు అమృత్ పథకం 1.0, 2.0 కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.1,639.43 కోట్లలో రూ.840.67 కోట్లనే వైసీపీ ప్రభుత్వం విడుదల చేసింది. మిగతా రూ.798.76 కోట్లను దారి మళ్లించేసింది. ఈ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద ఇవ్వవలసిన రూ.574.71 కోట్లను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసింది. ఒక్క సాక్షి పత్రికకు ప్రకటనల రూపంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం దోచిపెట్టిన సొమ్ము అక్షరాలా రూ.403 కోట్లు. టీడీఆర్ బాండ్ల రూపంలో రూ.2వేల కోట్లకు పైగా కమీషన్ల రూపంలో నొక్కేశారు. ఒక్క ఏపీ ఫైబర్ నెట్ సంస్థలోనే రూ.151 కోట్లకు ఎలాంటి బిల్లులు కనిపించడం లేదంటే వైసీపీ ప్రభుత్వ దోపిడీని అర్థం చేసుకోవచ్చు. ఒకవైపు సుపరిపాలన సాగిస్తూనే, మరోవైపు వ్యవస్థల ప్రక్షాళనకు నడుం బిగించింది కూటమి ప్రభుత్వం. గంజాయి సాగుని నిర్వీర్యం చేస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొనేలా చర్యలు చేపడుతున్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రాభివృద్ధికి సైంధవుడిలా అడ్డుపడిన జగన్‌రెడ్డి అండ్ కో... అధికారం కోల్పోయినా కూడా ప్రజా తీర్పును గౌరవించకపోగా, ఇప్పటికీ కూటమి ప్రభుత్వాన్ని బలహీనపరిచే కార్యక్రమాలనే చేస్తున్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల నిరంతర కృషికి అందరూ అండగా నిలబడాలి. జగన్ భ్రష్ట విధానాల కారణంగా అతలాకుతలమైన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే పనిలో అందరూ భాగస్వాములు కావాలి.

# ఎన్నాళ్లకెన్నాళ్లకు ఈ ప్రజాస్వామ్య పరిమళం!



ఇటీవల తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ప్రజాస్వామ్య పరిమళం తెలుగు సమాజాన్ని ఆహ్లాదపరిచింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి మీద బీఆర్ఎస్ నాయకులు చేసే అతిపెద్ద విమర్శ 'ఆయన పెద్దగా చదువుకోలేదు, ఆయనకు ఏం తెలియదు' అన్నది. కానీ ఆయన ప్రజాస్వామిక విలువలను, సమాజాన్ని బాగా చదివి ఆకళింపు చేసుకున్న, నిఖార్సైన విద్యాధికుడని ఈ అసెంబ్లీ సమావేశాలు నిరూపించాయి. 2004 నుంచి 2009 దాకా ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీ నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ప్రధాన ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు మధ్య పోటాపోటీ వాతావరణాన్ని ప్రతిబింబించేది. రాష్ట్ర సమస్యలు, అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో ఇద్దరికీ అవగాహన ఉండటంతో సుదీర్ఘ చర్చలు సాగేవి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అంశం కూడా ఆ చర్చల్లో ప్రధానపాత్ర అయ్యింది. ఇక 2009 తర్వాత ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అన్నదే అతి ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రులు ఎందరు మారినా ప్రధాన అజెండా ప్రత్యేక తెలంగాణ అంశమే. ఈ అంశం నుంచే తిరుగులేని నాయకుడిగా ఎదిగిన కేసీఆర్ హయాంలో తెలంగాణలో పాలన ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతుందని ప్రజలు ఆశించారు. ఉద్యమంలోంచి పుట్టిన పార్టీకి నాయకుడిగా ఎదిగిన పెద్దమనిషి ప్రజాస్వామ్య విలువల్ని కాపాడుతారని తెలంగాణ సమాజం భావించింది. కానీ 2014-2023 మధ్య తెలంగాణ అసెంబ్లీలో ఆ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. "మీకేం తెల్వదు.... సోయి లేదా.... తెల్వకుండా మాట్లాడకు.... ఏయ్ నే చెప్తున్నాగా వినండి... నాకన్నా ఎక్కువ తెలుసా..." బహిరంగ సభల్లో మాట్లాడే ఈ భాష తెలంగాణ అసెంబ్లీలో 2014-2023 మధ్య తరచుగా వినిపించేది. ప్రతిపక్షం అంటే గౌరవం ఏ మాత్రం ఉండేది కాదు. వారికి బాధ్యతాయుతంగా సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్న భావనతో ఏకంగా సభలో ప్రతిపక్షమే లేకుండా చేయడానికి జరిగిన ప్రయత్నాలను చూశాం. సందర్భం ఏదైనా, సమస్య ఏదైనా ఇదొక్కటే ధోరణిగా కేసీఆర్ ముఖ్యమంత్రి హయాం నడిచిపోయింది. అసెంబ్లీలోనే అనుకుంటే పొరపాటుబీ సభ బయటకు వచ్చాక కూడా అదే ధోరణి! ఏ జర్నలిస్ట్‌కూ సభలో జరిగిన దాని గురించి అడిగే అవకాశమే లేదు. ఏదైనా సందర్భంలో జర్నలిస్ట్‌ల నుంచి ప్రశ్నలెదురైనా, "ఏంటయ్యా... ఏం ప్రశ్న అది... నీకు తలకాయ ఉందా? నువ్వు ఏ ఛానెల్లో పని చేస్తున్నావు... నాకు తెల్వదులే నువ్వు చెప్పు..." ఇలా అహంకారపూరిత సమాధానాలతో దాదాపు దశాబ్ద కాలం వెళ్లిపోయింది. తెలంగాణ సమాజ ఆకాంక్షలకు తగ్గట్టుగా 2023లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కొత్త ప్రభుత్వం ఏర్పడింది. రేవంత్‌రెడ్డి హయాంలో ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రతి అసెంబ్లీ సమావేశంలోనూ స్పష్టంగా కనిపించింది. ప్రతిపక్షం ఏ ప్రశ్న వేసినా ముఖ్యమంత్రి లేదా ఒకరిద్దరు ముఖ్యులు మాత్రమే అందరి తరపున సమా ధానాలు చెప్పే ధోరణికి ఫుల్‌స్టాప్ పడింది. ప్రతి మంత్రిత్వశాఖ తరపున ఆయా మంత్రులే లేచి నిక్కచ్చిగా, స్పష్టంగా, ఆత్మవిశ్వాసంతో తమ ప్రభుత్వ వైఖరిని చెప్పగలిగే పరిస్థితి వచ్చింది. ఈ వ్యవహారం కన్నుల పండుగగా అనిపించింది. కేసీఆర్ కాలంలో జరిగిన దానికి పూర్తి భిన్నంగా అవసరమైన సందర్భాల్లో మాత్రమే సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడ్డం కొందరికి ఆశ్చర్యం కూడా కలిగించింది. ఈ విషయంలో సీఎంతో పాటు శాసన సభ వ్యవహారాలను పర్యవేక్షించిన మంత్రి డి. శ్రీధర్‌బాబు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాలి. ఇక ప్రభుత్వ విధానాలు, సమస్యలు, పరిష్కారాల విషయంలో అధికారపక్షంలో వివిధ వర్గాలకు చెందిన నాయకులు స్వేచ్ఛగా మాట్లాడడం కొత్తగా తెలంగాణ అసెంబ్లీలో కనిపించిన దృశ్యం. ఎప్పుడూ రాజకీయ ప్రయోజనం కలిగించే పాపులర్ అంశాలే కాకుండా సమాజానికి అత్యవసరమైన విద్య, వైద్యం తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చ జరగడం ఆరోగ్యకరమైన సంకేతం. విద్యా, ఉపాధి రంగాలపై కేవలం సుదీర్ఘ చర్చలకే పరిమితం కాకుండా బడ్జెట్ కేటాయింపుల విషయంలోనూ అదే అనుకూలత ప్రస్ఫుటంగా కనిపించింది. విద్య, వైద్యం, ఉపాధి మాత్రమే కాదుబీ తెలంగాణ సమాజానికి అవసరమైన ప్రతి రంగం మీద సావధానంగా, నిశితంగా, క్షుణ్ణంగా చర్చలు జరిగాయి. అంతకన్నా ముఖ్యమైన విషయం ఒకటి ఉంది. అదేమిటంటే- ఈ చర్చల్లో ప్రధాన ప్రతిపక్షం భాగస్వామి అయింది అనడం కన్నా అయ్యేలా ప్రభుత్వం చూసుకుంది అని చెప్పొచ్చు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించే ఏ ప్రశ్న వచ్చినా అధికారపక్షం దూకుడు ధోరణితో సభను ఇంకాస్త వేడెక్కించి అంశాన్ని పక్కదోవ పట్టించేది. అదీ కాకుంటే సభ నుంచి ప్రతిపక్ష సభ్యుల్ని బలవంతంగా బయటకు పంపేది. ఒక దశలో అధికార పక్షాన్ని ప్రశ్నించి ప్రయోజనం లేదనే పరిస్థితిలో ప్రతిపక్ష సభ్యులే నిర్వీర్యం అయ్యే వాతావరణం కల్పించారు. ఇలా ఎన్నో టక్కుటమార విద్యలతో నాడు అధికారపక్షం ముందుకు నడిచింది. అందుకు పూర్తి భిన్నంగా రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ అసెంబ్లీ నడుస్తోంది. తనకే సర్వం తెలుసు అనుకునే నాయకులకు పూర్తి భిన్నంగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహారశైలి వుంది. ఆయన సభలో మాట్లాడుతున్నప్పుడు పదేపదే సంబంధిత మంత్రులు, ఆయా ప్రాంతాల, వర్గాల, శాసనసభ్యుల పేర్లను ప్రస్తావించడం, వారి అభిప్రాయాలకు విలువివ్వడం చూశాం. ఈ పరిణతి లేక అధికారపక్షం నుంచి ప్రతిపక్షానికి పడిపోయిన బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ కనీసం ఆ బాధ్యతలు కూడా సరిగా నిర్వర్తించలేక సభకు దూరంగా వుండటాన్ని తెలంగాణ సమాజం జాగ్రత్తగా గమనిస్తోంది. పేరుకు విద్యావంతులైన వాళ్లు కింద పడ్డా పైచేయి తమదే అంటున్నారు. నిజంగా సమాజాన్ని చదువుకున్న విద్యాధికులు పై మెట్టులో ఉన్నప్పటికీ వినయంగా ఉంటున్నారు. తెలంగాణ సమాజానికి ప్రస్తుతం ఇలాంటి నాయకత్వమే అవసరం. ఈ బీజాలు భవిష్యత్తులో బలమైన, నిజమైన ప్రజాస్వామ్య తెలంగాణ నమూనాకి బాటలేస్తాయి.

# వరలక్ష్మీ వ్రతం ప్రాశస్త్యం ఈజీగా చేసుకోవాలంటే..



శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున ఈ వ్రతాన్ని చేసుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఈ వ్రతం గురించి సాక్షాత్తూ పరమేశ్వరుడే పార్వతీదేవికి చెప్పినట్టు 'స్కాంద పురాణం' పేర్కొంటోంది. భక్తుల పాలిట వరాల కల్పవల్లి అయిన వరలక్ష్మి రూప, గుణ విశేషాలన్నీ శ్రీసూక్తంలో ప్రస్తావితమై ఉన్నాయి. స్త్రీలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు వరలక్ష్మీ వ్రతం ఆచరించడం తప్పనిసరి. లక్ష్మీదేవి సంపదలనిచ్చే తల్లి. సంపదలంటే కేవలం ధనం మాత్రమేకాదు. ధాన్య సంపద, పశు సంపద, గుణ సంపద, జ్ఞాన సంపద మొదలైనవి ఎన్నో ఉన్నాయి. "వర'అంటే శ్రేష్ఠమైన అని అర్థం కూడా ఉంది.

**సిద్ధ లక్ష్మీ మోక్ష లక్ష్మీ జయలక్ష్మీ సరస్వతి**
**శ్రీ లక్ష్మీ వరలక్ష్మీశ్చ ప్రసన్న మమ సర్వదా**

కార్యసిద్ధి, సంసారబంధ విమోచనం వల్ల సిద్ధించే మోక్షం, ఆటంకాలను అధిగమించి పొందే జయం, విద్య, సంపద, శ్రేష్టత... ఇవన్నీ వరలక్ష్మీ స్వరూపమైన సద్గుణాలు. ఆ గుణాలను పొందడానికి ఉద్దేశించినదే వరలక్ష్మీ వ్రతం. అంతటి విశిష్టమైన ఈ వ్రతాన్ని ఆచరించి, లక్ష్మీ అనుగ్రహాన్ని పొందడానికి తగిన ప్రవర్తన కలిగి ఉండాలని చారుమతి పాత్ర ద్వారా శ్రీ వరలక్ష్మీ వ్రతకథ చెబుతోంది.

ఈ వ్రతం రోజు చదివే వరలక్ష్మీ కథలో.. సాక్షాత్తూ లక్ష్మీ దేవే కలలో సాక్షాత్కరించి, వ్రత విధానాన్ని వివరించడం.. గృహిణిగా చారుమతి ఆదర్శనీయతకు నిదర్శనం. నిస్వార్థత, తోటివారికి మేలు కలగాలనే మనస్తత్వం, ఎలాంటి భేదభావాలు లేకుండా అందరినీ కలుపుకొని పోయే సహృదయత కలిగిన వారినే లక్ష్మీదేవి అనుగ్రహిస్తుందని ఈ కథ తెలియజేస్తోంది. ఈ లక్షణాలను అందరూ అలవరచుకోవాలనే సందేశాన్ని ఇస్తోంది.

### పూజా విధానం..

భక్తితో వేడుకుంటే వరాలందించే తల్లి వరలక్ష్మీ దేవి. ఈ వ్రతాన్నిఆచరించడానికి ఏ నిష్ఠలు, నియమాలు, మడులు అవసరం లేదు. నిశ్చలమైన భక్తి, ఏకాగ్రచిత్తం ఉంటే చాలు. వరలక్ష్మీవ్రతం ఎంతో మంగళకరమైంది. ఈ వ్రతాన్నిచేయడంవల్ల లక్ష్మీదేవి కృపాకటాక్షలు కలిగి ఐశ్వర్యం సిద్ధిస్తుంది. సకల శుభాలుకలుగుతాయి. స్త్రీలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం ఆచరించడం తప్పనిసరి. లక్ష్మీదేవి సంపదలనిచ్చే తల్లి. సంపదలంటే కేవలం ధనం మాత్రమేకాదు. ధాన్య సంపద, పశు సంపద, గుణ సంపద, జ్ఞాన సంపద మొదలైనవి ఎన్నో ఉన్నాయి. 'వర' అంటే శ్రేష్ఠమైన అనే అర్థం కూడా ఉంది. శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం రోజున తెల్లవారుజామునే నిద్రలేచి, అభ్యంగన స్నానాన్ని ఆచరించాలి. ఇంటికి ఈశాన్య భాగంలో ఆవుపేడతో అలికి ముగ్గులు పెట్టి, మండపాన్ని ఏర్పాటుచేసుకోవాలి. ఇంటి ఆచారాన్ని బట్టి కలిశం ఏర్పాటు చేసుకుని పూజ చేసుకోవడం లేదా అమ్మవారి ఫొటో లేదా రూపును తెచ్చుకుని పూజించాలి. పూజాసామగ్రి, తోరాలు, అక్షతలు, పసుపు గణపతిని ముందుగానే సిద్ధం చేసుకుని ఉంచాలి.

### తోరం తయారు చేయు విధానం..

తెల్లటి దారాన్ని ఐదు లేక తొమ్మిది పోగులు తీసుకుని దానికి పసుపు రాయాలి. ఆ దారానికి ఐదు లేక తొమ్మిది పూలు కట్టి ముడులు వేయాలి. అంటే ఐదు లేక తొమ్మిది పోగుల దారాన్ని ఉపయోగించి, ఐదు లేక తొమ్మిదో పువ్వులతో ఐదులేక తొమ్మిది ముడులతో తోరాలను తయారుచేసుకుని, పీఠం వద్ద ఉంచి పుష్పాలు, పసుపు, కుంకుమ, అక్షతలు వేసి, తోరాలను పూజించి ఉంచుకోవాలి. ఆవిధంగా తోరాలను తయారుచేసుకున్న తరువాత పూజకు సిద్ధంకావాలి.

### ఆ రోజు వీలుకాకపోతే..

శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్నిఆచరించాలి. ఆ రోజున వీలుకాకపోతే తరువాత వచ్చే శుక్రవారాలలో కూడా ఈవ్రతాన్ని చేయకోవచ్చు. వరలక్ష్మీ వ్రతానికి ఆదిదేవతయైన లక్ష్మీదేవి ఒకనాటి రాత్రి సమయంలో చారుమతికి కలలో సాక్షాత్కరించింది. సువాసినులందరూ చేసే ప్రాభవ వ్రతం. 'శ్రీ వరలక్ష్మీ నమస్తు వసుప్రదే, సుప్రదే' శుక్రవారం రోజున జరుపుకునే వరలక్ష్మీవ్రతంతో ధన, కనక, వస్తు,వాహనాది సమృద్ధులకు మూలం. శ్రావణ శుక్రవార వ్రతాలతో పాపాలు తొలిగి లక్ష్మీ ప్రసన్నత కలుగుతుంది.

### కేవలం వరాల కోసం కాదు..

లక్ష్మీ పూజ అంటే కేవలం ధన, కనక, వస్తు రూపాలను అర్థించడానికి కాదు... భావ దారిద్ర్యాన్ని తొలగించాలని ప్రార్థించడానికి. మంచి గుణాలు, సంపద, ఉత్సాహం, కళాకాంతులు, ఆనందం, శాంతం, పెద్దల పట్ల గౌరవం, సామరస్యం, మంచి మనస్తత్వం, లోకహితాన్ని కోరుకోవడం.. ఇవన్నీ లక్ష్మీప్రదమైన లక్షణాలు. వాటిని కోరుకుంటూ లక్ష్మీ పూజ చేసి ఆ తల్లి అనుగ్రహాన్ని పొందాలి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com